TIMES OF VARTHA (14-09-2024)MAD_times of varha main (13-2).qxd 9/14/2024 7:16 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శనివారం, 14- సెప్టెంబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 46 | పేజీలు 11 | వెల : 6/-


# షరతుల్లేని తక్షణ సాయం

- కేంద్రం ఎలాంటి షరతులు లేకుండా నిధులు ఇవ్వాలి
- రాష్ట్రం మునిగినా ఎన్డీఆర్ఎఫ్ నిధులు వాడుకోలేని స్థితి
- ఎస్ఎస్ఆర్, ఎన్డీఆర్ఎఫ్‌కు పొంతన లేకపోవడం వల్లే..
- 1350 కోట్ల నిధులున్నా రూపాయి వాడుకోలేకపోతున్నాం
- విపత్తు నిధులపై ఉన్న నిబంధనలను కేంద్రం సడలించాలి
- వైపరీత్యాలపై హెచ్చరికల కోసం ఓ వ్యవస్థ ఉండాలి: సీఎం
- కేంద్ర బృందంతో భేటీ.. 10 వేల కోట్ల నష్టంపై నివేదిక
- 'తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవానికి' రండి
- కేంద్ర మంత్రులు అమిత్ షా, గజేంద్రసింగ్, కిషన్‌రెడ్డి, సంజయ్‌లకు సీఎం రేవంత్ ఆహ్వానం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మానవీయ కోణంలో ఆలోచించి రాష్ట్రానికి వరద సా యం చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి కేంద్ర బృందాన్ని కోరారు. రాష్ట్రంలో భారీ వ ర్షా లు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని కేంద్ర బృందం దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువెళ్లారు. ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలో వరదల వల్ల జరిగిన నష్టం గురించి సిఎం వివరించారు. ఇటీవ ల కురిసిన భారీ వర్షాలు, వరదలతో తీ వ్రంగా నష్టపోయిన రాష్ట్రాన్ని పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర బృందంతో సచివాలయంలో శుక్రవారం సిఎం రేవంత్‌రెడ్డి స మావేశమయ్యారు. ఈ సమావేశంలో రెవె న్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపి రఘురాం రెడ్డి, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సిఎస్ శాంతికుమారి, ఇ తర ఉ న్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరిగిన వరద నష్టం గురించి కేంద్ర బృందానికి మంత్రులు వివరించారు. ఎక్కడెక్కడ నష్టం తీవ్రంగా జరిగిందో వివరించారు. పంటలు ముంపునకు గురై తీవ్రంగా నష్టపోయిన ప్రాంతాల గురించి వివరించడంతో పాటు ఆస్తినష్టం జరిగిన తీరును కూడా కేంద్ర బృందానికి వారు సవివరంగా తెలిపారు. వరదలతో తీ వ్రంగా నష్టపోయిన తెలంగాణకు ఎలాంటి నిబంధనలు లేకుండా తక్షణ సాయం కింద నిధులు విడుదల చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని సిఎం రేవంత్ కో రారు. వరదల శాశ్వత పరిష్కారానికి కేం ద్ర వద్ద యాక్షన్ ప్లాన్ ఉండాలని సిఎం సూచించారు.తెలంగాణ రాష్ట్రం మొత్తం మునిగిపోయినా ఎన్డీఆర్‌ఎఫ్ లో అందుబాటులో ఉన్న రూ. 1,350 కోట్లల్లో ఒక్క రూ పాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం వాడుకునే పరిస్థితి లేదని ముఖ్యమంత్రి కేంద్ర అధికారుల బృందం దృష్టికి తీసుకెళ్లారు. ఒక కిలోమీటర్ రోడ్డు దెబ్బతింటే, కేవలం ఒక లక్ష రూపాయలు ఖర్చు చేయాలని రేట్లకు నిర్ణయించారని, దీంతో తాత్కాలిక మరమ్మతులు కూడా చేపట్టే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో జరిగిన నష్టంతో పాటు ఇక్కడ అమల్లో ఉన్న ఎస్ఎస్ఆర్ రేట్ల వివరాలను కూడా కేంద్రానికి నివేదిస్తామని, వాటిని పరిశీలించి విపత్తు సాయం అందించాలని ముఖ్యమంత్రి అన్నారు.

### లక్షలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది

ఇప్పటి వరకు వివిధ శాఖల నుంచి అందిన సమగ్ర అంచనాల ప్రకారం రూ. 10,032 కోట్ల నష్టం వాటిల్లిందని అన్నారు. ఇంకా పూర్తి వివరాలు రావాల్సి ఉందన్నారు. తనతో పాటు మంత్రులు, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించటంతో భారీగా ప్రాణనష్టం తగ్గిందని చెప్పారు. వేలాది ఇండ్లు దెబ్బతిన్నాయని, లక్షలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందన్నారు. పంట పొలాల్లో బండరాళ్లు, కంకర, మట్టి మేటలు వేయటంతో రైతులు కోలుకోలేనంత నష్టపోయారన్నారు. చాలా చోట్ల రహదారులు, రోడ్లు, కల్వర్టులు, చెర్వులు కొట్టుకుపోవటంతో నష్టం ప్రాథమిక అంచనాలను మించిపోయిందని సిఎం కేంద్రబృందానికి వివరించారు.

### పోలీసు బెటాలియన్‌లను ఉపయోగించుకుంటాం

భవిష్యత్‌లో వరదలు వచ్చినప్పుడు ఆదుకునేందుకు, తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉన్న పోలీసు బెటాలియన్‌లను ఉపయోగించుకుంటామని సిఎం తన ఆలోచనలను కేంద్ర బృందంతో పంచుకున్నారు. ప్రతి బెటాలియన్‌లో ఎంపిక చేసిన వంద మందికి ప్రత్యేక శిక్షణను అందిస్తామని అన్నారు. వారికి అవసరమైన పరికరాలు, శిక్షణ, నైపుణ్యం నేర్పేందుకు ఎన్డీఆర్ఎఫ్ సాయం కోరుతున్నామన్నారు. మేడారం అటవీ ప్రాంతంలో ఇటీవల దాదాపు 50 వేల ఎకరాల్లో చెట్లు నేలమట్టమైన సంఘటన సమావేశంలో చర్చకు వచ్చింది. అటవీ ప్రాంతంలో జరిగినందున ఎలాంటి ముప్పు వాటిల్లలేదని, మైదాన ప్రాంతంలో జరిగితే భారీ ప్రమాదం వాటిల్లేదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. దేశంలో ఇప్పటివరకు ఇలాంటి సంఘటన జరిగినట్లు తమ దృష్టికి రాలేదని కేంద్ర బృందం అభిప్రాయపడింది. అందుకే కేంద్రం నుంచి నిపుణుల బృందాన్ని పంపించి శాస్త్రీయంగా అధ్యయనం చేయించాలని ముఖ్యమంత్రి కోరారు. అలాంటి సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా

మిగతా 11లో..

## శాంతిభద్రతలపై
# సిఎం సీరియస్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిపై సిఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయినట్లు అధికార వర్గాల సమాచారం. రాష్ట్రంలో అధికారాన్ని కోల్పో యిన కొందరు వ్యక్తులు శాంతి భద్రతలకు విఘాతం క లిగించడానికి ప్రయత్నిస్తున్నారని అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరిం చాలని డిజిపి జితేందర్‌ను సీఎం ఆదేశించినట్టు ఈ వర్గాల సమాచారం. రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రతిపక్షం పార్టీ నేతలు చేస్తో న్న కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించినట్టు తెలిసింది. సీపీ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగిన ఎమ్మెల్యేలను అదుపులోకి తీసుకొన్న ఎమ్మెల్యేలను తలకొండపల్లి, కేశంపేట పోలీసు స్టేషన్లకు తరలించిన సందర్భంగా గురు వారం రాత్రి చోటు చేసుకున్న పరిణా మాల పట్ల సీఎం అసహనం వ్యక్తం చేసినట్టు ఈ వర్గాల సమాచారం. ఈ అంశంపై డిజిపితో సీఎం ఫోన్‌లో మాట్లాడినట్టు తెలిసింది.

### ముగ్గురు కమిషనర్లతో డిజిపి సమీక్ష

రాష్ట్రంలో శాంతి భద్రతలు, పోలీసుల పనితీరు పట్ల సిఎం రేవంత్ సీరి యస్‌గా కావడంతో డిజిపి జితేందర్ శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్ పరిధి లోని మూడు కమిషనరేట్ పరిధిలోని అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వ హించారు. శాంతి భద్రతల పట్ల రాజీపడవద్దని, హైదరాబాద్ బ్రాండ్ ఇమే జీని దెబ్బతీసే శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిందిగా డిజిపి ఆదేశిం చారు. రెండు రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో సైబరాబాద్, హైదరాబాద్, రాచకొండ కమిషనర్లకు డిజిపి దిశానిర్దేశం చేసారు.

మిగతా 11లో..

# హైకోర్టులో హైడ్రా




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నగరంలో చెరువులు, కుంటలు, నాలాలు ఆక్రమిస్తూ నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్న హైడ్రాను రద్దు చేయాలంటూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైడ్రాను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం తీసుకొచ్చి జీవో 99ను ఛాలెంజ్ చేస్తూ లక్ష్మీ అనే మహిళ పిటిషన్ ఫైల్ చేశారు. దీనిపై హైకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. హైడ్రా ఏర్పాటు నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని పిటిషనర్ వాదించారు. జిహెచ్ ఎంసి యాక్ట్ ప్రకారం వాటి అధికారులను మరొక అధికారికి ఇవ్వకూడదని తెలిపారు. జిహెచ్‌ఎంసికి ఉన్న అధికారులను హైడ్రాకు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. జివో 99 ప్రకారం హైడ్రాకు ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారి లేదా ప్రభుత్వ కార్యదర్శి అధికారిగా ఉండాలని కానీ ప్రస్తుతం హైడ్రాను ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారి కాకుండా ఉన్న వ్యక్తిని నియమించారని ప్రస్తావించింది. వాదనల అనంతరం ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

## ఎమర్జెన్సీని తలపిస్తోన్న
# రేవంత్ పాలన

- సీఎం డైరెక్షన్‌లోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడులు
- రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా? : మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు
- రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు
- హరీశ్‌రావు హౌస్ అరెస్ట్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సీఎం రేవంత్‌రెడ్డి పాలన ఎమర్జెన్సీని తలపిస్తోందని, సీఎం డైరెక్షన్, ప్రేరణతోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడులు చేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన సీఎం, మంత్రులు.. వాళ్ల పార్టీ నేతలను రెచ్చగొడుతున్నారని, వారే అలా ఉంటే కార్యకర్తలు మరెలా ఉంటారని 'యధా రాజా.. తదా ప్రజా' అని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉ న్నాయా అని ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లా కోకాపేటలోని హరీశ్‌రావు నివాసంలో ఆయన్ను శు క్రవారం పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. అయితే తాను ఆస్పత్రికి వెళ్లాలని హరీశ్‌రావు పోలీసులకు చెప్పగా వారు అడ్డుకున్నారు. ఈ క్రమంలో హరీశ్‌రావుకు పోలీసులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. అయితే పోలీసులు హరీశ్‌రావును మాత్రం ఇంటికే పరిమితం చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు..సీఎం రేవంత్‌రెడ్డి డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని హరీశ్ అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తే ఇతర విషయాలు తెర మీదికి తెచ్చి అసలు విషయాలను పక్కాదారి పట్టించే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల విషయంలో హైకోర్టు రేవంత్‌కు మొట్టికాయలు వేసిందన్నారు. ఈ విషయాన్ని పక్కదారి పట్టించేందుకు ఈ దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. వరద బాధితుల కోసం ఖమ్మం వెళ్తే అక్కడ తమపై దాడులు చేశారని, దాడి చేసిన వారిపై ఇప్పటికీ ఎఫ్ఆర్ఐ నమోదు కాలేదన్నారు. గతంలో నల్లగొండలో తమ బస్సుపై, సిద్దిపేటలోని తన క్యాంపు కార్యాలయంపై దాడి చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు కౌశిక్‌రెడ్డి

మిగతా 11లో..

# పంట వేస్తేనే రైతు భరోసా



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో ఈసారి పంట వేసిన రైతులకే రైతు భరోసా అందిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తెలిపారు. గద్వాల జోగులాంబ జిల్లా, అలంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు నూత న కార్యవర్గ ప్ర మాణ స్వీకారం సందర్భంగా శుక్రవారం జరిగిన కార్యక్ర మంలో ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మం త్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రేషన్ కార్డులేని రైతులు, రెండు లక్షల పైన రుణం ఉన్న రైతులు, సాంకేతికంగా పొరపాటు జ రిగి, ఇంతవరకు రుణం అందని రైతులకు, ఈ నెలాఖరులోపు రు ణమాఫీ చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో 42 లక్షల మంది రైతుల రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేయడానికి ఇప్పటివరకు రూ. 31 వేల కోట్లు వెచ్చించామని తెలిపారు. రైతును రాజు చేయడ మే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ఏర్పాటు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమని అన్నారు. వ్యయసాయపరంగా, విద్యాపరంగా రాష్ట్రాన్ని ముం దుకు తీసుకుపోతున్నట్లు తెలిపారు. తాను గతంలో నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులపై అవగాహన ఉందన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సస్యశ్యామలమైతే తెలంగాణ యావత్తు సస్యశ్యామలం అవుతుందని అన్నారు. కృష్ణ, తుంగభద్ర నదుల మధ్యన ఉన్న నడిగడ్డ ప్రాంతాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. రైతన్నను, నేతన్నను రెండు కళ్లుగా చూసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేనేత కార్మికులకు రూ. 30 కోట్లు మాఫీ చేసిందన్నారు. అకాల వర్షాల వల్ల ఖమ్మం జిల్లాలో అనేకమంది రైతులు నష్టపోయారని, రాష్ట్రంలో కూడా రైతులు నష్టపోయిన సమగ్ర నివేదిక తెప్పించి న్యాయం చేస్తామని అన్నారు. రైతులకు పంట బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి ఆదుకుంటుందని వెల్లడించారు.





## రోలేక్స్ అండ్ మన ట్రెండ్స్ షోరూమ్స్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలో వినాయక్ నగర్ లో మన ట్రేడ్స్ మచ్చ అండ్ రోలెక్స్ మెన్స్ వేర్ లను నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు మొదట వినాయక్ లో ఉన్న మన ట్రెండ్స్ మచ్చ ఫ్యాషన్ మేన్స్ వేర్ నేటి తరనికి ఫ్యాషన్ కు అనుకునంగా ముఖ్యంగా యువకులకు ఆకర్షించే విధంగా రెడీమేడ్ షర్ట్స్, టీషర్ట్స్, ఫార్మల్ పాయింట్స్ ఉన్నాయని అన్నారు. వ్యాపారంలో నాణ్యత నిబద్దతో ఉంటే భవిష్యత్ లో ఉన్నత స్థాయికి వెళ్లొచని అన్నారు. రాహుల్, వందన్, మహేష్, అభిలాష్ రెడ్డి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, 23వ డివిజన్ కార్పొరేటర్ మల్లేష్ యాదవ్, బిజెపి నాయకులు హరీష్, కృష్ణ, బాబీ సింగ్, శేఖర్, నాయకులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కాలేజ్ గా అప్గ్రేడ్ చేయడాన్ని ప్రకటిస్తున్నాం

### పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేయడాన్ని స్వాగతిస్తున్నామని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ, ఇంజనీరింగ్ కాలేజిగా అప్గ్రేడ్ చేయాలని 2022 సంవత్సరం నుంచి నేటి వరకు పిడిఎస్యు వరుసగా ఆందోళన కార్యక్రమాలు చేసిందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని కలిసి ఇంజనీరింగ్ కాలేజి అనేది ఉమ్మడి నిజామాబాద్ జిల్లా విద్యార్థుల ఆకాంక్ష అని తెలిపారన్నారు. ఉమ్మడి నిజామబాద్ జిల్లాకే కాకుండా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులకు ఉపయోగకరమని పిడిఎస్‌యు గా ఆందోళన కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఫలితంగా ప్రభుత్వం నిజామాబాద్ పాలిటెక్నిక్ కాలేజీని ఇంజనీరింగ్ కాలేజీ గా అప్గ్రేడ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పడడం ద్వారా నిజామబాద్ జిల్లాకే కాకుండా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పేద విద్యార్థులకు, ముఖ్యంగా బాలికలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రభుత్వ టెక్నికల్ ఎడ్యుకేషన్ అందుతుందన్నారు. ఇది పిడిఎస్యు నాయకత్వంలో పోరాడిన పాలిటెక్నిక్ విద్యార్థుల విజయం అని తెలిపారు.




అదేవిధంగా ఇంజనీరింగ్ కాలేజీ అప్గ్రేడ్ చేయడానికి కృషిచేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి ధన్యవాదాలు తెలిపారు. వెంటనే ఇంజనీరింగ్ కాలేజ్ అప్గ్రేడ్ సంబంధించిన నిధులను విడుదల చేసి ఇంజనీరింగ్ తరగతులు ప్రారంభించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి నాయకులు శ్రీకాంత్, మహేష్, తరుణ్, కోఫ్లీ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన శశిభూషణ్



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సాలూర మండల నూతన తహసీల్దార్ గా శశి భూషణ్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. నియోజకవర్గ ఎన్నికల సమయంలో డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వహించి సాలూర మండలానికి బదిలీపై వచ్చి తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు.రైతు లకు,ప్రజలకు రెవెన్యూ సమస్యలేమన్నా ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు.తమ పరిధిలో పరిష్కారం పరిష్కారం కానీ సమస్యలేమన్న ఉంటే సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి సమస్యలు పరిష్కారం అయ్యేవిదంగా చూస్తామన్నారు. రెవెన్యూ సిబ్బంది విధుల పట్ల అంకితభా వంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించే విషయంలో ముందుండాలని ఆయన సూచించారు.

## వ్యవసాయ సలహాదారులుగా బాధ్యతలు స్వీకరించనున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

రాష్ట్ర వ్యవసాయ సలహాదారులుగా నియమితులైన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి శనివారం పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఉదయం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని హార్టికల్చర్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు డిసిసిబి మాజీ చైర్మన్ భాస్కర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు .ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నేడే శనివారం ఏకాదశి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

ఈరోజు శుక్రవారం దశమి ఒక పూట భోజనం ఒక పూట అల్పాహారం. రేపు ఏకాదశి.. భోజనం చేయకూడదు.. పండ్లు, పాలు, డ్రై ఫ్రూట్స్, పల్లీలు, బెల్లం, షాబుదాన తదితర పదార్థాలు తీసుకొని ఏకాదశి వ్రతం చేయవలెను.. ఏకాదశి వ్రతం ఆరోగ్యపరంగా,ఆధ్యాత్మికపరంగా అద్భుతమైనది. ఏకాదశి మీద జపాన్ శాస్త్రవేత్తలు పరిశోధన చేసి నోబెల్ బహుమతి గ్రహించారు.. ఏకాదశి చేయనివారు రేపటి నుంచి ప్రారంభించవచ్చు.. ఎల్లుండి ఆదివారం ద్వాదశి మళ్లీ ఒక పూట భోజనం ఒక పూట అల్పాహారం.ఈ వ్రతంలో శ్రీకృష్ణ నామస్మరణ ఎక్కువగా చేయవలెను అని శ్రీకృష్ణ సత్సంగ్ ప్రచారకులు పిన్నూరి మల్లికార్జున్ గురుస్వామి ఒక ప్రకటన లో పేర్కొన్నారు .

## బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించిన పెంట్యాల



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

బీఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పై కాంగ్రెస్ దాడి చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ చింతకాని మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాపాలన ముసుగులో నియంత పాలన నడుస్తుంది అని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే ఇంటి పై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని ,పార్టీ పిలుపు మేరకు హైదరాబాద్ వెళ్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేయడం మంచిది కాదు.కాంగ్రెస్ ప్రభుత్వ నియంత వైఖరి మారాలని డిమాండ్ చేశారు.ఈ అక్రమ అరెస్టులు, నిర్బంధాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదు. ప్రజా క్షేత్రంలో ఎండగడతాం అని పెంట్యాల పుల్లయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మాజీ వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు ,మాజీ మండల రైతు కన్వీనర్ పొనుగోటి రత్నాకర్, చింతకాని యోజన విభాగం అధ్యక్షులు పిన్నెల్లి శ్రీనివాస్ ,మండల నాయకులు గడ్డం శ్రీను, పచ్చగాని కొండలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సమావేశానికి తరలి రావాలి : సున్నం సాయిలు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం కేంద్రంలోని బిజెపి కార్యాలయం ఆవరణలో శనివారం మూడు గంటలకు నిర్వహించే నసురుల్లాబాద్ మండల బిజెపి కార్యకర్తల సమావేశానికి బిజెపి ముఖ్య నాయకులు ,కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు, పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని నసురుల్లాబాద్ మండలబిజెపి పార్టీ అధ్యక్షుడు సున్నం సాయిలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ,ఎండాల లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై సమావేశానికి మార్గదర్శకం చేయనున్నారని ఆయన పేర్కొన్నారు. శక్తి కేంద్రం ఇంచార్జ్ లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## యువకుడు ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త - పిట్లం



పిట్లం మండలంలోని తిమ్మానగర్ గ్రామానికి చెందిన బొమ్మల నాందేవ్. (23) అనే వ్యక్తి గ్రామంలో జులాయిగా తిరుగుతూ ఉ ఒడడంతో తల్లిదండ్రులు గురువారం నాడు మందలించగా క్షణికావేశంలో అతను శుక్రవారం నాడు ఉదయం తెల్లవారుజామున గ్రామ శివారులో వాళ్ల పొలానికి దగ్గరలో వేపా చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందినట్లు ఎస్సై రాజు తెలిపారు. తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## రావినూతలలో ఘనంగా హిందీ దినోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని రావినూతల ఉన్నత పాఠశాలలో హిందీ దినోత్సవం హిందీ ఉపాధ్యాయులు ఎండి గౌసుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించి, హిందీ యొక్క గొప్పతనాన్ని గురించి పిల్లలకు కథలు ఉపన్యాసాలు వివరించి, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి పుల్లయ్య, కోటేశ్వరరావు, ఎం శ్రీనివాసరావు, ఎండి గౌసుద్దీన్, వి ప్రమీల పాల్గొన్నారు.

## ఎల్‌ఆర్‌ఎస్ కింద దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలి

### అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

టైమ్స్ ఆఫ్ వార్త -మెదక్ జిల్లా ప్రతినిధి


శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులపై సంబంధిత ఇరిగేషన్ ఏఈలు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్స్ తో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను సమర్ధవంతంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని, ఎల్‌ఆర్‌ఎస్ కింద మొత్తం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి. మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల వారీగా దరఖాస్తుల వర్గీకరణపై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ పంచాయతీరాజ్ ఇరిగేషన్ సంబంధిత శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రెండో విడత ప్రజా పాలన ప్రారంభించే అవకాశం ఉందని ప్రభుత్వ ఆదేశాలు రాగానే ఈ ప్రక్రియ కొనసాగించడానికి సంసిద్ధంగా ఉండాలని చెప్పారు. ఈనెల 17వ తారీఖున ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని. అన్ని పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయపతాక ఆవిష్కరణ నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఇన్చార్జ్ అధికారి కరుణాకర్, ఎంపీడీవోలు, ఎం పి ఓ లు, ఇరిగేషన్ ఏఈలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మున్సిపాలిటీ




టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపంలో అన్న ప్రసాద వితరణ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



పట్టణంలోని 3వ వార్డు, ఎస్వి టెంపుల్ ఏరియా, అంబేద్కర్ కాలనీలోని అంబేద్కర్ కాలనీ గణేష్ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం భక్తులకు, ప్రజలకు అన్నప్రసాద వితరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహశీల్దార్ సతీష్, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, ఏఎస్ఐ మాజీద్ ఖాన్ ముఖ్య అతిథులుగా హాజరై, గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా మండలి కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దాసరి శ్రావణ్ కుమార్, దాసరి రాజనర్సు, బండ సారయ్య, దాసరి ఎల్లారం, రాజశేఖర్, పచ్చిక తేజ, గాదె రాజు, సాయి, గణేష్, రాకేష్ లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

### కమ్మ సేవా సమితి నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

సీనియర్ శాసనసభ్యులు, అరికెపూడి గాంధీ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను కమ్మ సేవా సమితి తీవ్రంగా ఖండిస్తుందని సేవా సమితి మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల నాయకులు తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, తెలంగాణ కమ్మ సేవా సంఘాల అధ్యక్షుడు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, తెలంగాణ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ (పిఏసి) అరికెపూడి గాంధీ ఇంటికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గాజులు, చీరలు పంపిస్తానని, ఎమ్మెల్యే గాంధీ ఇంటిపై జెండా ఎగురవేస్తానని అంటూ, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతూ, సీనియర్ శాసనసభ్యుడని గౌరవం సైతం లేకుండా వాడు, వీడు అని సంబోధిస్తూ, అసభ్య పదజాలంతో మాట్లాడడం సిగ్గుచేటని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి



గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కొల్లి విష్ణువర్ధన్ రావు, అధ్యక్షుడు వడ్డే వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గంగవరపు వెంకటేశ్వరరావు, కోశాధికారి వెనిగళ్ళ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు గంగవరపు శ్రీహరి, నాయకులు గంగవరపు శ్రీనివాసరావు, గద్దె శ్రీనివాస్, గొడవర్తి సుధీర్, హరి నారాయణ, నూతక్కి సూర్య కుమార్, రామకృష్ణ లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (14-09-2024)MAD_times of varha main (13-2).qxd 9/14/2024 7:17 AM Page 4



## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో. బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా స్థాయి ప్రారంభోత్సవం సమావేశం నిర్వహించినారు. ముఖ్య అతిథులుగా బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి హాజరై ఆమె మాట్లాడుతూ. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బిజెపి పార్టీని సభ్యత్వ నమోదులో బలోపేతం చేయాలని. ప్రతి బిజెపి కార్యకర్త నిరంతరం శ్రమ చేస్తేనే ఈ సభ్యత నమోదులో సక్సెస్ అవుతామని . జిల్లా లేదా రాష్ట్రస్థాయి బిజెపి క్యాడర్ నుండి సూచన లో మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని ప్రతి కార్యకర్తను కోరినారు. జిల్లా నాయకులు పాశం భాస్కర్ సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి నుండి రాష్ట్ర స్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతి కార్యకర్త ఈ సమావేశంలో పాల్గొన్నందుకు వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపినారు. రాష్ట్ర నాయకులు ఏల చంద్రశేఖర్. . పాశం భాస్కర్ దంతూరి సత్తయ్య రాచకొండ కృష్ణ. మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ మండల జనరల్ సెక్రెటరీ లోడే లింగ స్వామి. మైసోల్ల మచ్చగిరి. నాగయ్య గౌడ్ మందులనాగరాజు. కొత్త రామచంద్రు తానేష్ వెంకటేశం. మంద నరసింహ .బొడిగ ఆనంద్. భాగ్యమ్మ బుల్లెట్ మాధురి మందుల లక్ష్మి.కే లక్ష్మి సిహెచ్ అంజమ్మ. పాల్గొన్నారు..

# సింగరేణి కార్మికులు 40 శాతం లాభాల వాటా చెల్లించాలి

### సమస్యల పరిష్కారానికి ఆందోళనలు జయప్రదం చేయండి

### బిఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



సింగరేణి 2023-24 గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన వాస్తవ లాభాల నుండి కార్మికులకు 40 శాతం లాభాల వాటాను వెంటనే చెల్లించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్)రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి లు డిమాండ్ చేశారు. సింగరేణి ఏరియా కాసీపేట 2గనిపై బిఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వార సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బొగ్గు గని కార్మికుల సమస్యల పరిష్కారానికి బిఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళనలను సింగరేణి కార్మికులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కోల్ మైన్స్ ప్రాపిడెంట్ ఫండ్(సిఎంపిఎఫ్) భవిష్యనిది లో జరిగిన 1000 కోట్ల కుంభకోణాన్ని సిబిఐతో విచారణ జరిపి, బాధ్యులైన వారిపైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, సంబంధిత సొమ్మును సీఎంపిఎఫ్ ట్రస్ట్ లో జమ చేయాలని, ప్రావిడెంట్ ఫండ్ ఆన్ లైన్ ప్రక్రియను వెంటనే ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలు నిర్మించి, అధునాతమైన వైద్య పరికరాలను ఏర్పాటు చేస్తూ, సూపర్ స్పెషాలిటీ వైద్యులను నియమించి, నాణ్యమైన బ్రాండెడ్ కంపెనీ మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను సింగరేణి రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించే పన్నుల నుండి సింగరేణి యాజమాన్యం ద్వారా రియంబర్స్మెంట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. సింగరేణి అభివృద్ధి కొరకు భూములు కోల్పోయిన ప్రభావిత గ్రామాలకు అభివృద్ధి చేయుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. కారుణ్య నియామకాలతో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, సింగరేణిలో పనిచేస్తున్న ప్రతి కార్మికుని సొంతింటి కల నెరవేర్చుటకు 250 గజాల భూమి, 50 లక్షల రూపాయల వడ్డీ లేని రుణం కల్పించుటకు చర్యలు తీసుకొని ప్రతి కార్మికుని సొంతింటి కలలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సింగరేణి వ్యాప్తంగా కార్మికులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించుటకు రాపిడ్ గ్రావిటీ ఫిల్టరైజేషన్ ద్వారా మంచి నీరు సరఫరా చేయుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించుట కొరకు సీబీఎస్ఈ పాఠశాలలు ఏర్పాటు చేస్తూ, కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య అందిస్తూ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న పిల్లలకు ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి నిధులతో సివిల్ సర్వీస్, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 4, ఎస్ఎస్సి ఆర్ఆర్బి, బిఎస్ఆర్బి ఉద్యోగాలు కొరకు కోచింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. పారిశ్రామిక వివాదాల చట్టం పద్ధతి బొగ్గు పరిశ్రమలలో ఒకే విధంగా ఉండాలని, సింగరేణిలో చెకప్ సిస్టం, వెరిఫికేషన్ సిస్టం లను ప్రవేశ పెట్టాలని తెలిపారు. కాంటాక్ట్ కార్మికులకు ఎనిమిది గంటలు విధులు కల్పిస్తూ, ఉద్యోగ భద్రత కల్పించాలని, బయోమెట్రిక్ హాజరు, హై పవర్ కమిటీ వేతనాలు, వైద్యం, సామాజిక భద్రత, పిఎల్ఆర్ బోనస్ మొదలైనవి చెల్లించాలన్నారు. గని ప్రమాదాలకు కారకులైన అధికారుల పైన తక్షణమే చర్యలు తీసుకుటకు ఆదేశాలు, నియమ నిబంధనలు ఏర్పాటు చేయాలన్నారు. సేఫ్టీ కమిటీలలో జాతీయ సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు డొనికెల రమేష్, ఏరియా కార్యదర్శి గుర్రం ప్రదీప్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి చెట్టి వీరన్న, గని పిట్ కార్యదర్శి అచ్చ ప్రదీప్, నాయకులు అఖిలేష్ యాదవ్, ఆంబోతు సురేష్, కల్వల రాము, బూడిద వెంకటేష్, కిరణ్ కుమార్, చల్ల సాయి, చీకటి శ్యామ్ సుందర్ లు పాల్గొన్నారు.

## ఉప్పల లింగస్వామిని పరామర్శించిన



### కాంగ్రెస్ పార్టీ ఓబిసి కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి తండ్రి ఉప్పల పెద్దులు,అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు,కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నాయకులు దంటిక అశోక్ యాదవ్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ్మా,రాచకొండ రమేష్ బాబు,ఉప్పల కృష్ణ, తదితరులు.పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయున్ని సన్మానించిన విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్త-చంద్రుగొండ

చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నో ఏళ్లుగా నాలుగో తరగతి ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఎర్రగుంట హై స్కూల్ కు బదిలీపై వెళ్తున్న కుసుమరాజు విజయ్ కుమార్ ను శుక్రవారం చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అలాగే మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువాతో పూల బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. సుదీర్ఘకాలం చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసిన విజయ్ కుమార్ బదిలీపై వెళ్లడం తమకు ఎంతో బాధ కలిగించిందన్నారు. అందరితో కలివిడిగా ఉంటూ విద్యార్థులతో స్నేహభావంగా ఉండటమే కాకుండా తోటి ఉద్యోగులకు చేదోడువాదోడుగా ఉంటూ అందరి మన్ననలను అందుకోవటం జరిగిందన్నారు. ఒకానొక సమయంలో తల్లిదండ్రులు కూడా స్కూల్లో విజయ్ ఉన్నాడు. ఏ సమాచారమైన మాకు తెలుస్తుంది అన్న ధీమాతో ఉండేవారని అలాంటి ఉద్యోగి బదిలీలపై వెళ్ళటం ఒకందుకు బాధ కలిగించిన కూడా ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం అన్నారు. రాబోయే రోజుల్లో ఉన్నతాధికారుల మన్నలను పొంది ఉన్నత శిఖరాల ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎండి వాజీదు, ఉపాధ్యాయులు రాజేశ్వరి, కైసర్, మధు, లక్ష్మణ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దారా వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సూర వెంకటేశ్వర్లు, మండల నాయకులు భూపతి రమేష్, మల్లెం వెంకటేశ్వర్లు, బాబురావు, చోటు, పాఠశాల మాజీ కో ఆప్షన్ షబ్బీర్, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డిని ముందుంచి కెసిఆర్ ఆడుతున్న డ్రామాలు

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




టిఆర్ఎస్ నాయకుడు కౌశిక్ రెడ్డిని ముందు ఉంచి కేసీఆర్ డ్రామాలు ఆడుతున్నారని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి విమర్శించారు. బిఆర్ఎస్ నాయకుడు కౌశిక్ రెడ్డి చేసిన వాక్యాలను ఖండిస్తూ కాంగ్రెస్ భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి కాంగ్రెస్ భవన్ లో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో కెసిఆర్ తెలంగాణ వాసులకు ఇక్కడ సెటిల్ అయిన వారికి మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని, కానీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఎక్కడ కూడా భంగం కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిపాలన కొనసాగిస్తుందని దీనిని కేసీఆర్ గమనించాలని మానాల మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికలకు ముందు సెటిలర్స్ కు సానుకూలంగా మాట్లాడిన కేసీఆర్ కౌశిక్ రెడ్డి విషయంలో అరికెపూడి గాంధీ నీ సెటిలర్ అంటూ మాట్లాడిన దాంట్లో మీరు ఎందుకు ఖండిస్తలేరని, దాంట్లో మీ పాత్ర ఏందో చెప్పాలని మానాల మోహన్ రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు సెటిలర్స్ పైన సానుకూలంగా మాట్లాడిన కేసీఆర్ మాటలు నమ్మి ఇక్కడ సెటిల్ అయిన వాళ్ళందరూ టిఆర్ఎస్ కు ఓట్లు వేసి గెలిపించారని కానీ ఇప్పుడు కౌశిక్ రెడ్డి రూపంలో కేసీఆర్ రాష్ట్రంలో అల్లర్లు సృష్టిస్తున్నాడని ఆరోపించారు. కేటీఆర్, హరీష్ రావు ఎంత ప్రయత్నించినా రాష్ట్రంలో అల్లర్లు కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడుతుందని హరీష్ రావు పోలీసుల పైన చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని, గడిచిన పది సంవత్సరాలు పోలీసులను బిఆర్ఎస్ నాయకులు ఆనిచివేశారని, కానీ ఇప్పుడు పోలీసులకు ప్రజాస్వామ్యంగా పనిచేసే హక్కు లభించిందని ఆయన అన్నారు. అదేవిధంగా జిల్లాలో మంత్రి ప్రశాంత్ రెడ్డి నిన్నటి నుంచి సన్నాయి నొక్కులు నోక్కుతున్నాడని, కౌశిక్ రెడ్డి మాటలు సరైన వాని అన్నట్టుగా వ్యవహరిస్తున్నాడని, నిజంగా ప్రశాంత్ రెడ్డికి కౌశిక్ రెడ్డి వాక్యాలు సరైనవి అనిపిస్తే అది తమ పార్టీ నిర్ణయం మేరకే జరిగిందని అన్నారు. బయటకి వచ్చి చెప్పాలని లేదంటే కేసీఆర్ దగ్గరికి వెళ్లి కౌశిక్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయించాలని మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్దాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, జిల్లా ఎన్ఎస్యుఈ అధ్యక్షులు వేణు రాజ్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ మహేష్, అబుద్ బిన్ నందన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రీతం, హుస్సేన్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలతో ఇళ్లల్లోకి మురుగు నీరు

### అనారోగ్యాలతో భగత్ సింగ్ నగర్ ప్రజలు

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



పట్టణంలోని భగత్ సింగ్ నగర్ వాసులు వర్షం వచ్చినప్పుడల్లా వరద నీరు స్థానిక నివాసాల్లోకి, దుకాణాల లోకి నేరుగా రావడం, అక్రమ నిర్మాణాలతో డ్రైనేజీ కాలువల ద్వారా మురుగునీరు సైతం కాలనీలో ప్రవేశించడంతో భగత్ సింగ్ నగర్ ప్రజలు తీవ ఇబ్బందులు పడుతూ, అనారోగ్యం పాలవుతున్నారని భగత్ సింగ్ నగర్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై గతంలో పట్టణం మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు నకు వినతి పత్రం అందజేయగా, శుక్రవారం ఆయన భగత్ సింగ్ నగర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత, భగత్ సింగ్ నగర్ వాస్తవ్యుడు రాయబారపు కిరణ్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు నకు పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ, భగత్ సింగ్ నగర్ కమాన్ బోర్డు వెనకాల గల మార్కెట్ షాపులలో వెనుక భాగం మొత్తం కబ్జాలు చేసి, డ్రైనేజీ నీరు పోకుండా కార్ పార్కింగ్లు నిర్మించి, షాపులకు మెట్లు కట్టి, కాలువలు పూర్తిగా మూసి వేయడంతో, డ్రైనేజీ సిస్టం పూర్తిగా ఆగిపోవడం జరిగిందన్నారు. దీంతో వర్షం వచ్చినప్పుడు కాలువల లోని మురికి నీరు, వర్షపు నీరు భగత్ సింగ్ నగర్ ఇండ్లలోకి ప్రవేశించి, ప్రజలు, చిన్న పిల్లలు అనారోగ్యాలకు గురి అవుతున్నారని తెలిపారు. వెంటనే స్పందించి, సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ నగర్ వాసులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఫ్రైడే - డ్రైడే

### సమర్థవంతంగా అమలు చేయడం వ్యాధుల నిర్మూలనకు మూల కారణం

### వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను అంచనా వేయాలని తాసిల్దార్‌కు ఆదేశించిన కలెక్టర్

### అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం సమపాలలో అందాలి

### విస్తృతంగా పర్యటించి. ఫ్రైడే- డ్రైడే , అంగన్వాడి సెంటర్, వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



శుక్రవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో అక్కన్నపేట గ్రామంలో ఫ్రైడే- డ్రైడే కార్యక్రమాన్ని, అంగన్వాడి సెంటర్, వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను జిల్లా పాలనాధికారి పరిశీలించారు. ఫ్రైడే- డ్రైడే సందర్భంగా మండలంలో కలెక్టర్ తనిఖీలు చేపట్టారు. తొలుత మండల అక్కన్నపేట గ్రామంలో పర్యటిస్తూ అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓ వీధిలో తాగి పడేసిన ఖాళీ కొబ్బరిబోండాలను పరిశీలించి అనంతరం పలువురు ఇళ్లకు వెళ్లి నీటి తొటి తొట్టిలను పరిశీలించారు. నిల్వ నీటిని తీసేయాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్య పనితీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు ప్రతి శుక్రవారం మండలాల్లో, గ్రామ పంచాయతీల్లో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని చెప్పారు. మురుగు కాల్వల శుభ్రత, కాల్వల చెత్తను ట్రాక్టర్ ద్వారా తొలగించుట, రోడ్ల మీద పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించుట, ఇంటి పరిసరాల్లో పిచ్చి మొక్కలను తొలగించుట, గ్రామాల్లోని ఇళ్లకు వెళ్లి నీటి తొట్టెలలోని నీటి నిల్వలను శుభ్ర పరచుట, ఆశాలతో ఇంటి సభ్యులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించుట, నీటి ట్యాంకులను శుభ్ర పరిచి వాటిలో ఆయిల్ బాల్స్ వేయించుట, నీటి ట్యాంకుల ట్యాపుల వద్ద పేరుకుపోయిన నాచును శుభ్ర పరచుట, ఊర్లలో ఫాగింగ్, బ్లీచింగ్ చేయించుట, డెంగ్యూ, చికెన్ గున్యా, టైఫాయిడ్, తదితర విష జ్వరాలు ప్రబలకుండా నిరంతరం జాగ్రత్తగా ఉండేలా ఇళ్లను, ఇంటి పరిసరాలను శుభ్ర పరచుట, తడి, పొడి చెత్తను వేర్వేరుగా చెత్త వాహనాల్లో వేయుట, వంటి పనులను చేపట్టారన్నారు. అనంతరం వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించి పరిశీలించి నష్టాన్ని అంచనా వేయాలని తాసిల్దార్ కి సూచించారు. అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి పౌష్టికాహార లోపం ఉన్న పిల్లల పైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంగన్వాడీ సెంటర్లో టీచర్లు పౌష్టికాహార లోపం ఉన్న పిల్లల్ని గుర్తించి, ప్రతి 15 రోజులకోసారి సరైన పద్ధతిలో బరువులు, ఎత్తు కొలతలను తీసి ఆన్లైన్లో సరైన విధంగా నమోదు చేయాలని, ఆశాలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, హెల్త్ సూపర్వైజర్ల పర్యవేక్షణలో తల్లిదండ్రులకు చిన్నారుల స్థితిని తెలియజేయాలన్నారు. అంగన్వాడీ సూపర్వైజర్ ప్రతి సెక్టార్ సమావేశంలో పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలపై ఆరా తీయాలని, వారి స్థితి వివరాల నివేదికను అందజేయాలని సూచించారు.

## పద్మశాలి యువజన సంఘం వద్ద ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం పద్మశాలి యువజన సంఘం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా పూజా కార్యక్రమంలో గంజి అంజయ్య,జయలక్ష్మి దంపతులు,పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షులు విడెం సాయి కిషోర్ నేత,విగ్రహ దాత మేకని రామకృష్ణ,సురపల్లి వెంకటేశం,పుట్టపర్తి రాజు,గంజి భరత్, గోశిక స్వామి,సురపల్లి నరహరి, దోర్నాల అంజయ్య,గంజి భరత్,సింగం కృష్ణ,కర్ణాటి నవీన్,తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.





## రైతులకు నష్టం జరగకుండా జాతీయ రహదారిని విస్తరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



జిల్లాలో మంచిర్యాల-ఆర్మూర్ మధ్య జాతీయ రహదారి 63 విస్తరణలో భాగంగా రైతులకు నష్టం జరగకుండా రహదారిని విస్తరించాలని బిజెపి నేత, పెద్దపల్లి మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ లు కోరారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్హెచ్ఏఐ) హైదరాబాద్ రీజియన్ రీజినల్ అధికారిగా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన శివశంకర్ ను హైదరాబాద్ లో భూములు కోల్పోతున్న రైతులు, ఇతరులతో కలిసి వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోర్లకుంట వెంకటేష్ నేత, వెరబెల్లి రఘునాథ్ లు మాట్లాడుతూ, ఆర్మూర్ – మంచిర్యాల ల మధ్య జాతీయ రహదారి 63 విస్తరణలో భాగంగా జిల్లాలోని లక్షట్టిపెట్ మండలం, హాజీపూర్ మండలాల రైతులు భూములు కోల్పోతున్నారని, గతంలో వారు ఎల్లంపల్లి ప్రాజెక్ట లో పంట భూములు కోల్పోయారని, ప్రస్తుతం మరల జాతీయ రహదారి విస్తీర్ణానికి రైతులు తమ భూములు ఇస్తే, రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు నష్టపోకుండా జాతీయ రహదారిని విస్తరించి, రైతులకు న్యాయం చేయాలని కోరారు.

## శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లుకు సిద్ధంగా ఉండాలి

సెప్టెంబర్ 17,న ఘనంగా ప్రజాపాలన దినోత్సవం ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణేష్ నిమజ్జనం, ప్రజా పాలన దినోత్సవం ఏర్పాట్లపై అదనపు కలెక్టర్లు రెవెన్యూ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహబూబాబాద్ పట్టణంలో నిజాం చెరువు, తొర్రూరులో పెద్ద చెరువు, మరిపెడలో మాకుల చెరువు, డోర్నకల్ బతుకమ్మ చెరువు, అలాగే గ్రామపంచాయతీ పరిధిలో సూచించిన చెరువులలో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు చేయడం జరిగిందని, శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్, సౌకర్యం, గజఈతగాళ్లను, లైఫ్ జాకెట్ లను, సిద్ధం చేసుకోవాలన్నారు. గణేష్ మండపాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, విద్యుత్ ప్రమాదాలు, తదితర విషయాలపై స్థానిక గణేష్ ఉత్సవ కమిటీలు, పోలీస్ రెవెన్యూ మున్సిపల్ గ్రామపంచాయతీ సిబ్బందిలతో సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఊరేగింపు జరిగే దారులను ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని చెరువుల వద్ద భారీ కేడ్స్, నిర్మించాలని, ట్రాఫిక్ రూట్ మ్యాపు ప్రకారం నిమజ్జనం నిర్వహించాలని సూచించారు, మండపాల వద్ద నిమజ్జనం జరిగే ప్రదేశాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనంపై ప్రత్యేక బృందాలను షిఫ్టులవారీగా నియమించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సూచించబడిన చెరువులలో మాత్రమే నిమజ్జనం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో వాగులలో నిమజ్జనం చేయకూడదని సూచించారు.

## వినాయకుడి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం




. టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిది

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది అని హరి ఓం జ్యువలరీ ప్రొప్రైటర్ హుకుం రామ్ చౌదరి (రాజు) అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చిన్న గూడూరు మండల కేంద్రంలోని రావి చెట్టు బజార్ లో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం హరి ఓం జ్యువలరీ ప్రొప్రైటర్ హుకుం రామ్ చౌదరి (రాజు) సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మండపం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందకరంగా ఉందని అన్నారు. అనంతరం వినాయక మండలి సభ్యులు మాట్లాడుతూ కులమాతలతీతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కరే దారాసింగ్, గాడిపెల్లి వెంకన్న, జన్నయ్య, సత్యనారాయణ, లోకేష్, సందీప్, కార్తీక్, సురేష్, చింటూ, నాగన్న, శ్రీరంగం శ్రీనివాస్, మోహన్, సూదగాని సాయి, జంపాల శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్ని రైతు వేదికలో రుణమాఫీ దరఖాస్తులను తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి




కేవలం మండల కేంద్రం సమీపంలోని రైతు వేదికల్లో మాత్రమే రైతు రుణమాఫీ రాని రైతుల నుండి దరఖాస్తులు తీసుకోవడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అన్ని రైతు వేదికల్లో రుణమాఫీ దరఖాస్తులు రైతుల నుండి తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ శుక్రవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొందరికి రుణమాఫీ రావడంతో మిగతా రైతులు లబోదిబో మంటున్నారని అర్హుల పేరిట ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. రుణ మాఫీ రాని రైతులందరూ దరఖాస్తులు చేసుకుంటే, పరిశీలించి, మిగతా వారికి సైత రుణమాఫీ వర్తింప చేస్తామని, దరఖా స్తు పెట్టుకోమని రైతులను కోరగా, వారు పరుగు పరుగున రైతు వేదికల చుట్టూ తిరుగుత ున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రం సమీపంలోని రైతు కేంద్రం వద్ద వేదిక వద్ద మాత్రమే దరఖాస్తు తీసుకోవడంతో సుదీర్ఘ ప్రాంతాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి రైతు వేదికల నందు సైతం దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు. రైతులు రుణమాఫీ కాకుండా ఇబ్బందులు పడుతుంటే, వ్యవసాయ పనులు నడుస్తున్న వేళలో, దరఖాస్తుల పేరిట పనులు మానుకుని, కార్యాలయ చుట్టూ తిరుగుతూ, రైతులు పడరాన్ని పాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ రోజుల్లో పనులు మానుకొని, దరఖాస్తులు పెట్టుకోవడానికి మండల కేంద్రానికి వెళ్లి, దరఖాస్తు చేసుకున్న పరిస్థితి వస్తుందని, గ్రామీణ ప్రాంతాల సైతం దరఖాస్తులు తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు.

## వినాయక మండలి ఆధ్వర్యంలో అన్నదానం






టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణంలోని గాంధీనగర్ శ్రీ వరసిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన పూజా కార్యక్రమంలో అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి-స్రవంతి దంపతులు పాల్గొని, గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వినాయక మండలి ఆధ్వర్యంలో మహిళలచే సామూహిక కుంకుమ పూజ కార్య క్రమం నిర్వహించారు. అనంతరం అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ ఎండి పిల్లి రవి-స్రవంతి దం ఊ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లి రవి మాట్లాడుతూ, గణ నాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, ఆనందోత్సాహాలతో సుఖంగా జీవించాలని భగవంతుని వేడుకున్నారు. అంజనీ పుత్ర ఆధ్వర్యంలో ఎన్నో ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినాయక మండలి నిర్వాహకులు, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

విద్యుత్ వినియోగదారులకు మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ ఎస్ టి మల్లేశం శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, 33/11కేవి అందుగులపేట విద్యుత్ లైన్ మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 9 గంటల నుండి 10 గంటల 30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. పట్టణంలోని సింగరేణి ఏరియా జిఎం కార్యాలయం, యాపల్, కేకే 2, ఊరు మందమర్రి, ఎర్రగుంటపల్లి, మార్కెట్, దీపక్ నగర్, శ్రీపతి నగర్, దొరల బంగ్లా, పాలచెట్టు, పులి మడుగు, అందుగులపేట, కోటేశ్వరరావు పల్లె, నార్లపూర్, బొక్కలగుట్ట, విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని,అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణ

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, ఎస్ఐ ఎస్ రాజశేఖర్, మండల తహశీల్దార్ సతీష్, పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటే శ్వర్లు తెలిపారు. పట్టణంలోని శ్రీశ్రీశ్రీ అక్షర యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని వెంకటేశ్వర దేవస్థానం ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధనగిరి అనంత ఆచా ర్యులు, నరసింహా చారి పురోహితులచే నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై, పూజా కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా అతిథు లను వినాయక మండలి నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షించడానికి ఏకో ఫ్రెండ్లీ మట్టి గణపతిలను స్థాపించి, అందరికీ ఆదర్శంగా నిలిచిన అక్షర యూత్ సభ్యులను ముందుగా ప్రశంసించారు. పిఓపి తో తయారుచేసిన గణపతులను నెలకొల్పడం వలన పర్యావరణానికి చేటు చేకూరుతుందని, నీటి కాలుష్యం అధికంగా జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క వినాయక మండపాల నిర్వహకులు ఇకపై మట్టి గణపతి ని ప్రతిష్ఠించుకొని, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. అక్షర యూత్ ప్రతిష్ఠించిన మట్టి వినాయకుడు పిఓపి తో తయారు చేసిన వినాయక విగ్రహాల కంటే మరింత ఆకర్షణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అక్షర యూత్ గణేష్ మండలి నిర్వాహకులు, సభ్యులు పాల్గొన్నారు.


## మండలంలో బీ ఆర్ ఎస్ నాయకుల అరెస్ట్



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ నియోజకవర్గం నిజాంపేట

బీ ఆర్ ఎస్ పార్టీ కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గాంధీ, ల మధ్య జరిగిన వివాదంలో కౌశిక్ రెడ్డి పై దాడికి అరెస్ట్ కు నిరాసనంగా సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు నేతృత్వంలో రాస్తారోకోకూ పిలుపునివ్వడంతో ఎటువంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా నిజాంపేట మండల బీ ఆర్ ఎస్ నాయకులను శుక్రవారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్ లో అరెస్టు చేశారు ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ నాయకులు మావురం రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము ఏర్పాటుకు ఎన్నో ఉద్యమాలు ధర్నాలు రాస్తారోకలు, అరెస్టులు, జైల్లో కూడా వెళ్లి వచ్చామని పోలీసులను పెట్టి మమ్మల్ని అరెస్టు చేసినంత మాత్రాన అదిరేది లేదు బెదిరేది ఏది లేదని కౌశిక్ రెడ్డి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు

## జిల్లా కలెక్టర్ ను కలిసిన బాంబో క్లస్టర్ సభ్యులు



టైమ్స్ ఆఫ్ వార్త-చంద్రుగొండ

ఏజెన్సీ ప్రాంతంలో నిరుపేదలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన బ్యాంబో క్లస్టర్ సభ్యులు శుక్రవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్య చందనతో కలిసి జిల్లా కలెక్టర్ వి జితేష్ పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. బ్యాంబో క్లస్టర్ కు సంబంధించిన అంశాలు, క్లస్టర్ ద్వారా ఉపాధి పొందుతున్న వారి వివరాలు జిల్లా కలెక్టర్ కు లిఖితపూర్వకంగా అందజేశారు. త్వరలోనే బెండలపాడు లోని బ్యాంబో క్లస్టర్ ను సందర్శించి ప్రభుత్వం తరఫున క్లస్టర్ కు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ చైర్మన్ వీసం నాగభూషణం వైస్ చైర్మన్ మల్లం కృష్ణయ్య, సభ్యులు సురేష్, కారం అన్వేష్, వర్ష శీను, తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి సీఐకి ఆహ్వానం

బజరంగ్ దళ్ గణేష్ మండలి రామయంపేట

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ రామాయంపేట




మెదక్ జిల్లా రామయంపేట మండలంలో గల బజరంగ్దళ్ గణేష్ మండలి ఆధ్వర్యంలో 15 తేదీన నిర్వహించే అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి రామయంపేట మండల సిఐకి ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బజరంగ్దళ్ గణేష్ మండలి సభ్యులు మాట్లాడుతూ 15వ తేదీన అన్నదాన కార్యక్రమం, 19వ తేదీన, గణేష్ నిమజ్జనం ఉంటుందని ప్రజలందరూ పాల్గొనాలని తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సరాఫ్ నిఖిల్, రామ్ కి, ప్రవీణ్,పవన్,విరాట్, పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ ముద్దుబిడ్డ ఏచూరి సీతారం సిపిఎం

టైమ్స్ ఆఫ్ వార్త- చంద్రుగొండ



యావత్ దేశం గర్వించదగ్గ మార్క్సిస్టు ముద్దుబిడ్డ కామ్రేడ్ ఏచూరి సీతారాం అని సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రామడుగు వెంకటాచారి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏచూరి సీతారాం మృతికి సంతాపంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఐదు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వెంకటాచారి మాట్లాడుతూ... దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న ఏచూరి సీతారాం నేటి యువతకు ఆదర్శం అన్నారు. తాను చనిపోయి కూడా తన పార్థివ దేహం వైద్య రంగానికి ఉపయోగపడాలని ముందే చెప్పి దహన సంస్కారాలు కూడా నిర్వహించకుండా ఆయన పార్థివ దేహాన్ని వైద్య సిబ్బందికి డొనేట్ చేయడం జరిగిందన్నారు. నిరంతరం బడుగు బలహీన వర్గాల కోసం తాపత్రయపడుతూ.. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనే దృఢ సంకల్పంతో ఎనలేని పోరాటాలు నిర్వహించి దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల నాయకుల పొందిన నిజమైన నేత ఏచూరి అన్నారు. నేటి యువత కూడా అతని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నివాళులర్పించిన వారిలో మండల కమిటీ సభ్యులు పెద్దిని వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, శాఖ కార్యదర్శి చల్లపల్లి రాజా, భద్రరావు, కిరణ్, కె వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
14-09-2024

6

# గ్రామపంచాయతీ ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల



టైమ్స్ అఫ్ వార్త-చండ్రుగొండ

గానుగపాడు గ్రామపంచాయతీకి సంబంధించిన గ్రామపంచాయతీ ముసాయిదా ఓటర్ల జాబితాను శుక్రవారం పంచాయితీ కార్యదర్శి అర్.సత్యనారాయణ పంచాయతీ కార్యాలయంలో ఉన్న నోటీసు బోర్డుపైన ప్రచురించారు.ఈ సందర్భంగా కార్యదర్శి అర్.సత్యనారాయణ మాట్లాడుతూ... రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితాను నోటీస్ బోర్డుపై పెట్టడం జరిగిందన్నారు. ఈ ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉన్న, పేర్లు మార్పులు చేసుకోదలచిన వారు ది 14 -9 -2024 నుండి ది 21 -9 -2024 వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలియజేయాలని సూచించారు.

# గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేసిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన లో మహాలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు గ్యాస్ సబ్సిడి పత్రా లను శుక్రవారం అందజేసిన బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్, మున్సిపల్ కమిషనర్ బి. శ్రీహరి రాజు . అనంతరం గణేష్ నిమర్జన ఏర్పాట్లలో భాగంగా కల్కి చెరువు కట్ట పై లైటింగ్ పనులను సమీక్షించారు. బోర్లం లోని మైనారిటీ హాస్టల్ లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని, వసతులను సమకూర్చాలని ప్రిన్సిపల్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉప్పరి గారి సరిత నర్సగౌండ,వార్డుఅధికారులు,సిబ్బంది, అర్పిలు, తదితరులు, పాల్గొన్నారు.

# కిష్టాపూర్ లో గణపతి మండపం వద్ద అన్న ప్రసాద వితరణ మహెూత్సవం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం కిష్టాపూర్ గ్రామంలో శుక్రవారం శ్రీ సాయి యువజన గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ మహెూత్సవాన్ని నిర్వహించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతిష్టించిన గణనాథునికి ఉదయం, సాయంత్రం, రాత్రివేళలో ప్రత్యేక పూజా చేపట్టి , భజన నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం మండపం వద్ద మహా అన్న ప్రసాద వితరణ మహెూత్సవాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజు గ్రామస్తులు గణనాథునికి భక్తిశ్రద్ధలతో పూజా లు నిర్వహిస్తూ గణేష్ ఉత్సవాల్లో పాల్గొంటున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దినేష్, శ్రీకాంత్, సాయి ప్రకాష్, కిరణ్, యువజన మండలి సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా సర్వేల్ ప్రగతి నగర్ కాలనీ గణపతి పూజ



**బోయ సరిత నర్సింహ్మా దంపతుల ఆధ్వర్యంలో**

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం సర్వేల్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రగతి నగర్ కాలనీ డబల్ బెడ్ రూమ్ బోయ సరిత నర్సింహ్మా దంపతుల ఆధ్వర్యంలో గణపతి విగ్రహానికి పూజ కార్యక్రమం చేయడం జరిగింది. అదేవిధంగా కుమారులు బోయ కార్తీక్, బోయ పవన్ కుమార్ ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించి వారు మాట్లాడుతూ ప్రగతి నగర్ డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు తీర్థప్రసాదాల స్వీకరించాలని కోరుకుంటూ ఎల్లప్పుడు తోడుంటూ ఆ దేవుని దీవెనలు నా కుటుంబం పైన ఉండాలని ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ, పెద్దనాన్న బోయ యాదమ్మ కీ"శే" చంద్రయ్య, కుమరుడు మీడియా ప్రతినిధి బోయ అనిల్ కుమార్ కుటుంబ సభ్యులు ప్రగతి నగర్ కాలనీవాసులు, డబల్ బెడ్ రూమ్ కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగులో మెదక్ జిల్లా అగ్రస్థానంలో నిలవాలి

**ఆయిల్ ఫామ్ రైతులకు రక్షణ,**

**ఆర్థిక సామాజిక వృద్ధి సాధించాలంటే**

**ఏకైక మార్గం ఆయిల్ ఫామ్ సాగు**

**తక్కువ పెట్టుబడి తక్కువ శ్రమతో కూడిన పంట**

**ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు కలెక్టర్**

**మెదక్ జిల్లా ఆయిల్ ఫామ్ తోటల సాగుకు అనుకూలంగా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్రవేత్తల ధ్రువీకరణ**

**2024-25 సంవత్సరమునకు గాను మెదక్ జిల్లాలో 02 వేల ఎకరాల ఆయిల్ ఫామ్ సాగుకు ప్రణాళికలు సిద్ధం**

**మెదక్ పట్టణంలో గల నస్కేట్ ఏరియాలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ క్రింద మొక్కలు నాటిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



ఆయిల్ ఫామ్ సాగులో మెదక్ జిల్లా అగ్రస్థానంలో నిలవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మెదక్ పట్టణంలో గల నస్కెట్ ఏరియాలో జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ఆయిల్ ఫామ్ తోటలకు అనుకూలంగా ఉందని ఆయిల్ ఫామ్ పరిశోధనా సంస్థ పెదవేరి మండలం ఏలూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్రవేత్తలు జిల్లాను సందర్శించి ధ్రువీకరణ జరిగిందని తెలిపారు. 2024-25 సంవత్సరానికి మెదక్7 జిల్లాలో ( 2 ) వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు సాగుకు ప్రణాళికలు చేసుకోవడం జరిగిందని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 1176 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని ఇప్పటివరకు 25 ఎకరాల ఆయిల్ ఫామ్ తోటలు పెట్టడం జరిగిందని చెప్పారు. 2023 - 24 సంవత్సరం మెదక్ జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు నిమిత్తం రైతులకు మొక్కలు సరఫరా చేయుటకు మరియు దిగుబడిని కొనుగోలు చేసి నూనె ఉత్పత్తి చేయుటకు ఈ జిల్లాలో ఫ్యాక్టరీ నిర్మించుటకు లివింగ్ ఫుడ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జీవో ఎంఎస్ నెంబర్ 25 ద్వారా జారీ చేయడం జరిగిందన్నారు. లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు మొక్కలు ఉత్పత్తి చేయుటకు చెల్మెడ గ్రామం నిజాంపేట మండలంలో 43 ఎకరాల స్థలంలో నర్సరీని స్థాపించడం జరిగిందని తెలిపారు.మెదక్ జిల్లాలో 2023- 24 సంవత్సరంలో 74 మంది రైతులు 336 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చెప్పడం జరిగిందని వివరించారు. ప్రభుత్వం ద్వారా 336 ఎకరాలకు సంబంధించి 13 లక్షల రూపాయల సబ్సిడీని రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని చెప్పారు. ఒక రైతు గరిష్టంగా 12. 50 ఎకరాల వరకు డ్రిప్ పరికరాలపై 90 % రాయితీ సదుపాయం కల్పించబడునని చెప్పారు. ఒక ఎకరానికి ఆయిల్ ఫామ్ మొక్కలకు 9,650 మొదటి సంవత్సరం సబ్సిడీ ఇవ్వడంతో పాటు, అంతర్ పంటల సాగు కొరకు మొదటి ,రెండవ, మూ డవ, నాలుగవ సంవత్సరాలకు గాను 26,450-00 సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన నాలుగో సంవత్సరం తర్వాత నిరంతర దిగుబడి వస్తు 10 నుంచి 12 టన్నులు దిగుబడి సాధించవచ్చునన్నారు. ప్రస్తుతము ఒక టన్ను ఆయిల్ ఫామ్ గెల 14,500 ఈ లెక్కన సంవత్సరానికి (01) లక్ష 74 వేల ఆదాయం వచ్చునని అన్ని ఖర్చులు పోను సంవత్సరమునకు ఒక ఎకరానికి 01 లక్ష 20 వేల ఆదాయం సమకూరునని పేర్కొన్నారు. రైతులు తమ ఆయిల్ ఫామ్ ఉత్పత్తులను ఫ్యాక్టరీ వరకు రవాణా చేసుకొనుటకు అధిక చార్జీలు కేటాయించవలసి రావడం వలన కంపెనీ వారు రైతులకు ఇబ్బందికలగకుండా ప్రతి 20 కిలోమీటర్లకు ఒక సేకరణ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కంపెనీ వారు గెలలను కొనుగోలు చేసిన తర్వాత నియమ నిబంధన ప్రకారం 14 రోజుల్లోపు రైతు ఖాతాలకు డబ్బులుజమ చేయబడుతుందని చెప్పారు. మెదక్ జిల్లాలోని రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడులు మరియు లాభం పొందాలని ఆకాంక్షించారు. ఇతర వివరాల కోసం ఉద్యానవనాధికారి మెదక్ (89777 14423), ఉద్యానవన అధికారి నర్సాపూర్ (8977714422) సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన పట్టి పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్ ,ఉద్యానవన అధికారులు రచన ,సంతోష్ కుమార్ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్, లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ కృష్ణ, జిల్లా ఆయిల్ ఫామ్ విస్తరణాధికారులు, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుడు ముందస్తు అరెస్ట్



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్, బారాస నియోజకవర్గం నాయకుడు షేక్ జుబేర్ ను పోలీసులు శుక్రవారం ఉదయం ముందస్తు అరెస్టు చేశారు. హైదరాబాదులో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అనుచరులు చేసిన దాడికి నిరసిస్తూ మాజీ మంత్రి హరీష్ రావు ఇచ్చిన పిలుపుమేరకు హైదరాబాద్ కు వెళ్లకుండా బారాస ముఖ్య నాయకులను, కార్యకర్తలను, పోలీసులు తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ముందస్తుగా అరెస్టు చేశారు

# కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి విప్లవ ఉద్యమానికి తీరని లోటు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏ చూరి మృతి విప్లవ ఉద్యమానికి తీరని లోటు అని సిపిఎం ఏరియా కార్యదర్శి నన్నే సాబ్ అన్నారు. శుక్రవారం బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాం ఏచూరి నమ్మిన సిద్ధాంతం కోసం విద్యార్థి దశ నుండి తుది శ్వాస వరకు సమ సమాజ నిర్మాణం కోసం విప్లవ ఉద్యమాలు చేపట్టిన నిబద్ధత కలిగిన గొప్ప నాయకుడు అని కొనియాడారు . ఆయన పనితీరు నేటి తరానికి ఆదర్శం అని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఇటీవల కురిసిన వర్షానికి కొట్టుకపోయినా చెరువులను పరిశీలించిన ఎమ్మెల్యే





**సంబంధిత అధికారులను పిలిచి పనులు వేగవంతం చేయాలని సూచించారు**

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల కేంద్రంలో తుంగతుర్తి శాసనసభ్యులు మండల సభ్యులు శుక్రవారం పర్యటించారు. స్థానిక గ్రామం పరిధిలోని నాగులకుంట, కొత్తచెరువు లను పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి వర్షపు నీరు ఉదృతంగా ప్రవహించి బతుకమ్మ ఘాట్, అలుగు ప్రాంతాలు కొట్టుకపోయాయి. దీంతో స్థానిక ప్రజల ఇళ్లల్లోకి నీరు చేరాయి. రైతులకు ఇబ్బందులు పడుతున్నారు అని అధికారులతో మాట్లాడి అక్కడే సమస్యకు పరిష్కారం చూపి వెంటనే పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మార్త కృష్ణమూర్తి, ఏల్లు అశోక్ రెడ్డి, వల్లపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కౌన్సిలర్ వంజరి జయరాజ్ ముందస్తు అరెస్ట్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లాలో బి ఆర్ఎస్ పార్టీ కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడికి నీరసనంగా సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆదేశాల మేరకు బి ఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమనీకి పిలుపునివ్వడంతో మెదక్ జిల్లా పట్టణ కేంద్రంలో గల బిఆర్ఎస్ 19 వ వార్డు కౌన్సిలర్ వంజరి జయరాజునూ శుక్రవారం ఉదయం 5:30 గంటల సమయంలో తన ఇంటి వద్ద అదుపులోకి తీసుకొని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాల బి ఆర్ఎస్ పార్టీ వాళ్ళను జరిపినయ్యకుండా మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ లోబైండ్ ఓవర్ చేశారు.ఈ సందర్భంగాకౌన్సిలర్ వంజరి జయరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బి ఆర్ఎస్ పార్టీ కౌశిక్ రెడ్డి ఇంటి పై దాడి చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు




# బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి హౌస్ అరెస్ట్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా

మెదక్ జిల్లా మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ని శుక్రవారం ఉదయం కొంపల్లి లో గల ఇంటి వద్దనే హౌస్ అరెస్టు చేశారు. శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ,హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మధ్య జరిగిన వివాదం నేపథ్యంలో ఈరోజు అరికెపూడి గాంధీ ఇంటికి ఇది వెళ్తానని కౌశిక్ రెడ్డి ప్రకటించడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నాయి. ఈ సందర్భంగా పార్టీల మధ్య ఎటువంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేస్తున్నారు ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీ నాయకులకు ఉద్యమాలు, ముందస్తు అరెస్టులు, జైలు కొత్త కాదని, పోలీసులను పెట్టి మమల్ని అణిచి వెయ్యాలని చూస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.





జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
14-09-2024
7

# కేజ్రీవాల్‌కు బెయిల్



ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆప్ నేత, సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. దేశవ్యాప్త సంచలనానికి దారితీసిన ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ అక్రమాలు పలువురు నేతలపై కేసులకు దారితీశాయి. సిబిఐ దాఖలు చేసిన కేసుకు సంబంధించి దీర్ఘకాలిక నిర్బంధం వ్యక్తుల స్వేచ్ఛను అన్యాయంగా హరించడమే అవుతుందని ధర్మాసనం ఈ నేపథ్యంలో ఆగ్రహం వ్యక్తం చేసింది. సిబిఐ ధోరణిని తూర్పార పట్టింది. ఈ స్కామ్‌కు సంబంధించి కేజ్రీవాల్‌ను ఇడి మార్చి 21వ తేదీన అరెస్టు చేసింది. మే 10 వ తేదీన లోక్‌సభ ఎన్నికల ప్రచారం నేపథ్యంలో తాత్కాలిక బెయిల్ దక్కింది. తరువాత జూన్ 2 నుంచి ఆయన జైలుకు పంపించారు. న్యాయమూర్తులు సూర్యకాంత్, ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం కేజ్రీవాల్‌కు రూ 10 లక్షలతో బెయిల్ బాండ్ , ఇద్దరు ష్యూరిటీల షరతులతో మంజూరు చేసింది. ఈ బెయిల్ దశలో కేజ్రీవాల్ బహిరంగంగా కేసు గురించి ఎటువంటి వ్యాఖ్యలకు దిగరాదని , ఇప్పుడు సిబిఐ కేసుకు సంబంధించి దీనిని మంజూరు చేస్తున్నామని ఇడి కేసులో వర్తించే నిబంధనలు ఇప్పుడు కూడా కేజ్రీవాల్‌కు వర్తిస్తాయని ధర్మాసనం తెలిపింది. ప్రస్తుత షరతుల నేపథ్యంలో కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా ఎటువంటి అధికారిక కార్యకలాపాలు నిర్వహించరాదు. సచివాలయానికి వెళ్లరాదు. అధికారిక కార్యాలయానికి కూడా హాజరుకారాదు. అత్యవసరం అయ్యి వెళ్లాలనుకుంటే తప్పనిసరిగా ఢిల్లీ లెఫ్టినెంట్ అనుమతి తీసుకోవల్సిందే. ఇక విచారణ ఇప్పటికిప్పుడు పూర్తి చేయడం కుదరదని పేర్కొన్నారు. ఇదే సమయంలో కేజ్రీవాల్ ద్వారా సాక్షాధారాల తారుమారు అవకాశం ఉందనే వాదనను కూడా బెంచ్ తోసిపుచ్చింది.

# బదిలైన ఉపాధ్యాయులకు సన్మానం...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామంలోని గవర్నమెంట్ హైస్కూల్లో గత 8నుండి పదేండ్లుగా విద్యా బోధన చేసి సేవలందించిన ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులను ఆగ్రామానికి చెందిన యువత సన్మానించారు. శుక్రవారం గ్రామ యువకులు స్కూల్లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన ఏడుగురు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులను శాలువలతో, బొకేలతో ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా నూతనంగా బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 2015-16 బ్యాచ్‌కు చెందిన పూర్వపు విద్యార్థులు స్పోర్ట్స్ డ్రెస్సులను అందజేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠాలు సరిగ్గా విని పరీక్షల్లో ఉత్తమ మార్కులను పొందాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రమేష్, గ్రామయువకులు తోట వెంకటేష్, బండారి నర్సింలు, సతీష్, విలాస్, కన్న రాజశేఖర్, ప్రకాష్, పవన్, అభిలాష్, హనుమంతు, భీమేష్ , నాగరాజు,మహేష్, నవీన్,ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# పురుగుల మందు తాగిన పున్న స్వామి మృతి

**మృత్యుని కుటుంబానికి న్యాయం చేసేదాకా కదిలేది లేదంటూ**

**పోలీసులతో వాగ్వాదం**

టైమ్స్ ఆఫ్ వార్త -మెదక్



రామయంపేట మండలంపురుగుల మందు తాగి హత్మహత్య చేసుకున్న గ్రామ బీ ఆర్ఎస్ అధ్యక్షులు రైతు పున్న స్వామి కుటుంబానికి న్యాయం చేయాలంటూ బంధువులురాస్తారోకో చేశారు.మెదక్ జిల్లా మెదక్ నియోజకవర్గం పరిధిలోని రామాయపేట మండలం సూతర్పల్లి గ్రామానికి చెందిన పున్న స్వామి అనే టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మరియు రైతు తన భూమి వివాదంలో కొందరు బెదిరింపులకు పాల్పడడంతో మనస్తాపం చెందిన పున్న స్వామి గత నాలుగు రోజుల క్రితం సెల్ఫీ వీడియో తీస్తూ బెదిరింపులకు పాల్పడిన వారి వివరాలు తెలియజేస్తూ పురుగుల మందు సేవించి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నారు అయితే బంధువులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈరోజు మృతి చెందారు దీంతో బంధువులు సందర్భంగా పోలీసులతో వాగ్వాదానికి గారు బెదిరింపులకు పాల్పడిన వారిని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు

# రేవంత్ రెడ్డి హయాంలో రౌడీ రాజ్యం

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గౌరీ శంకర్ గుప్తా**

**బిఆర్ఎస్ నాయకులు సంతోష్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త -మెదక్ కొల్చారం



మెదక్ జిల్లా కొల్చారం మండలం మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు తదితరుల అరెస్ట్ కు నిరసనగా హైదరాబాద్ కు వెళ్ళడానికి సిద్ధమైన బిఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా గౌరీ శంకర్ సంతోష్ టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో ధర్నా చౌక్ ఎత్తేస్తే.. వ్యాంగ్యంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి నేడు ప్రజాస్వామ్యంను ఖునీ చేశాడన్నారు. బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే గా గెలిచి కాంగ్రెస్ లోకి వెళ్లిన ప్రజా పద్దుల చైర్మన్ పదవిని అరికపూడి గాంధీ కి ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. తాను బి ఆర్ ఎస్ లోనే ఉన్నానని గాంధీ చెప్పడం సిగ్గుచేటన్నారు.. పాడి కౌశిక్ ను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు అరికపూడి గాంధీ, అయన అనుచరులను స్వేచ్ఛగా ఎమ్మెల్యే పై దాడి చేసేలా సహకరించారని ఆరోపించారు. గాంధీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అయితే తెలంగాణ భవన్ కు రావాలని, రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. .శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు తో సహా ఎమ్మెల్యే లను, బి ఆర్ ఎస్ శ్రేణులను అరెస్ట్ చేయడంపై తీవ్రంగా ఖండించారు.. హరీష్ రావు గాయపడ్డా దౌర్జన్యం గా తీసుకెళ్లడం వారి ఆరాచకానికి నిదర్శనమన్నారు.. అరెస్ట్ యూత్ విభాగం అధ్యక్షులు సంతోష్ రావు యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి ఆర్య రవీందర్ టిఆర్ఎస్ శ్రేణులను హౌస్ అరెస్టు చేశారు.

# ఖేలో ఇండియా వుమన్ సైక్లింగ్ రోడ్ ఈవెంట్ ఏర్పాట్లను పరిశీలించిన అబ్జర్వర్లు

**నేడు ఉదయం 7 గంటలకు ప్రారంభం కానున్న టైం ట్రయల్**

**సౌత్ ఇండియా లెవెల్ లో ప్రాతినిధ్యం వహించనున్న ఆరు రాష్ట్రాల మహిళ సైక్లిస్టులు**

**ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించనున్న ఎంపీ ధర్మపురి అరవింద్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సౌత్ ఇండియా ఉమెన్ సైక్లింగ్ రోడ్ ఈవెంట్ ఏర్పాట్లను ఖేలో ఇండియా సైక్లింగ్ పోటీల అబ్జర్వర్లు మాక్స్వెల్ ట్రెవర్, ఎం. కె. పాషా పరిశీలించారు. నిజామాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భూలోకం విజయ్ కాంత్ రావు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ నుంచి మాధవ నగర్ కు వెళ్లే బైపాస్ రోడ్డులో ఈ రోడ్డు ఈవెంట్ ను ఏర్పాటు చేశారు. స్టార్టింగ్ పాయింట్ నుంచి రెండున్నర కిలోమీటర్ల దూరం వరకు అప్ అండ్ డౌన్ డిస్టెన్స్ లో ఈ రేస్ నిర్వహించనున్నారు. ఇందులో దక్షిణ భారతదేశంలోని కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, అండమాన్ రాష్ట్రాల నుంచి ఓపెన్ విభాగంలో మహిళలు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఖేలో ఇండియా క్రీడా పోటీల నియమావళిని అనుసరిస్తూ వారి ఆదేశానుసారం అన్ని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఆరు రాష్ట్రాల నుంచి సుమారు 250 కి పైగా మహిళ సైక్లిస్టులు ప్రాతినిధ్యం వహించే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఆయా రాష్ట్రాల సైక్లిస్టులు తమ పేర్లను ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరికి నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ లో గల ఉమెన్స్ హాస్టల్ లో భోజన వసతి సౌకర్యాలను కల్పిస్తున్నారు. అంతేకాకుండా ఇందులో పాల్గొనే వారు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పతకాలతో రాణించినవారు ఉండటం గమనార్హం. ఉదయం ఏడు గంటలకు టైం ట్రయల్ ఈవెంట్ లో రోడ్ ఈవెంట్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ పోటీల ప్రారంభోత్సవానికి నిజామాబాద్ ఎంపీ



ధర్మపురి అరవింద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు విజయ్ కాంత్ రావు తెలిపారు. మొదటి రోజైన శనివారం ఉదయం 7 గంటల నుంచి 12 గంటల వరకు వివిధ కేటగిరీలలో పోటీలను పూర్తి చేయనున్నారు. అదేవిధంగా రెండవ రోజు ఆదివారం మాస్ స్టార్ట్ ఈవెంట్ సైతం ఉదయం 7 గంటల నుంచి 12 గంటల లోపు పూర్తి చేయనున్నారు. అనంతరం ఉమెన్స్ కాలేజీలోని ఆడిటోరియంలో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించి గెలుపొందిన విజేతలకు మెడల్స్, క్యాష్ అవార్డ్స్ బహుకరించామన్నారు.



# అతివేగం యువకుడు బలి

టైమ్స్ ఆఫ్ వార్త -మెదక్



హవేలి ఘనపూర్ మండలం మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండలం శాలిపేట గేటు వద్ద అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దాసరి కిరణ్ కుమార్ వయస్సు (19) మృతి చెందాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దాసరి కిరణ్ కుమార్ అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి తో కలిసి అతిగా మద్యం సేవించి పల్సర్ బైక్ పై వేగంగా రావడంతో మెదక్ నుండి సర్దన వైపు వెళుతున్న క్రమంలో బైకును అతివేగంగా ఆజాగ్రత్తగా నడపడం వలన ఈ ప్రమా దం జరిగింది. ఈ సంఘటనలో రోడ్డుపై పడి రాయికి గుద్దుకోవడంతో కిరణ్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందగా స్థానికులు ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే బాడీని మార్చరికి తరలించారు.

# సూర్య నాయక్ మృతదేహం స్వగ్రామానికి

**సహకరించిన ప్రజా ప్రతినిధులందరికీ ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్



గత 15 రోజుల నుంచి ఎదురుచూస్తున్న రాట్ల సూర్య నాయక్ మృతదేహం దుబాయ్ నుండి నేడు మృతుని స్వగ్రామానికి చేరుకుంది మృతదేహం దుబాయ్ నుంచి మృతుని గ్రామానికి చేరడానికి విశేష ప్రయత్నం చేసిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుకి గడ్డం శ్రీనివాస్ కి రాజ శ్రీనివాసరావు కి మురళీధర్ రెడ్డి కి మృతుని కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది రాట్ల సూర్య అబుదాబిలో మరణించాడని వార్త తెలిసిన వెంటనే గ్రామస్తులు కుటుంబ సభ్యులు మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు గారిని ఆశ్రయించడం జరిగింది మెదక్ ఎంపీ రఘునందన్ రావు వెంటనే స్పందించి భారత ప్రభుత్వ ఎంబసీ మరియు అబుదాబిలో ఒక అడ్వకేట్ ను మరియు రాజా శ్రీనివాసరావు టీం తో మాట్లాడి మృతదేహాన్ని మృతుని స్వగరావమైన తిమ్మక్కపల్లి గ్రామానికి తీసుకురావాలని సూచించిన వెంటనే రాజా శ్రీనివాసరావు గారి బృందం గల్ఫ్ జేఏసీ ఉపాధ్యక్షులు మురళీధర్ రెడ్డి వెంటనే స్పందించి మృతదేహాన్ని ఉచితంగా తెప్పించడానికికృషి చేశారు. ఉదయం శంషాబాద్ ఎయిర్పోర్టుకు ఐదు గంటలకు రావడం జరిగింది. అక్కడ నుండి మృతుని ఇంటికి అంబులెన్స్ ద్వారా పంపడం జరిగింది మృతదేహాన్ని తెప్పించడంలో సహకరించిన అధికారులకు రాజా శ్రీనివాస బృందానికి ఎంపీ రఘునందన్ రావు కూడా ధన్యవాదాలు చెప్పడం జరిగింది. మృతుని గ్రామానికి మృతదేహం రాగానే అంత్యక్రియలు జరిగాయి ఇట్టి అంత్యక్రియలలో బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ పాల్గున్నారు.

# సామూహిక కుంకుమ పూజలు

**కుంకుమ పూజకు భారీ సంఖ్యలో పాల్గొన్న మహిళలు**



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

వినాయక చవితి నవరాత్రులలో భాగంగా ఏడవ రోజు శుక్రవారాన్ని పునస్కరించుకొని గణేష్ మండపం వద్ద సామూహిక కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. చంద్రుగొండ ప్రధాన సెంటర్ లో ఆర్యవైశ్యులు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో సామూహిక కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కుంకుమ పూజలను గ్రామ పురోహితులు విప్పర్ల వెంకట రామకృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కుంకుమ పూజల్లో గ్రామంలో ఉన్న మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులందరికీ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# తెలంగాణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



ఈ నెల 17 వ తేదీన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా.. అందుకు ఏర్పాట్లను పక్కాగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 17వ తేదీన మన జిల్లా లో జరిగే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కే .కేశవరావు, (అడ్వైజర్ టు గవర్నమెంట్) రానున్నట్లు తెలిపారు.ఆ రోజున అన్ని పాఠశాలల్లో, కార్యాలయాల్లో ఉదయం 9:30 గంటల వరకు జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. అలాగే సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఉదయం పది గంటలకు ముఖ్య అతిధి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం , ముఖ్యఅతిథి సందేశం, పోలీసుల గౌరవ వందనం స్వీకరణ, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శనలు కార్యక్రమాలు ఉంటాయని అందుకు గాను మినట్ టూ మినట్ ప్రోగ్రామ్ షెడ్యూల్ తయారు చేసుకొని తగిన ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

# శ్రీ చక్రేశ్వర శివాలయం హుండీ లెక్కింపు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయం హుండీ లెక్కింపు నిర్వహించారు. శుక్రవారం ఆలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా ఇన్స్పెక్టర్ కమల, ఈఓ రవీందర్ గుప్తా ఆధ్వర్యంలో శ్రావణ మాసానికి సంబంధించిన హుండీ లెక్కించారు.హుండీ లెక్కింపు ద్వారా రూ.86,653 నగదు ఆదాయం సమకూరినట్టు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏవో రాములు, ఆలయ ప్రధానార్చకులు గణేశ్ శర్మ, మహేశ్ శర్మ, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఫ్రెషర్స్ డే

**ప్రభుత్వ జూనియర్ కళాశాల రామాయంపేట**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లా రామాయంపేట మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల రామాయంపేట లో ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఫ్రెషర్స్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ నోడల్ ఆఫీసర్ మాధవి మరియు రామయంపేట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజా గౌడ్, సబ్ ఇన్స్పెక్టర్ బాలరాజు పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలను నెరవేర్చాలని సమాజానికి ఉపయోగపడే భావి భారత పౌరులుగా తయారు కావాలని చెప్పారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజా గౌడ్ మాట్లాడుతూ తాత్కాలిక ఆనందాన్ని ఇచ్చేటటువంటి చెడు అలవాట్లకు లోను కాకూడదు, ఇప్పుడు కష్టపడితే తర్వాత సుఖపడతారు అని చెప్పారు. ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదవాలి మంచి స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ



కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ హేమజ్యోతి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ఇన్చార్జ్ బాలా గౌడ్, మల్లేశం శ్రీనివాసాచారి,బాబురావు, ఆంజనేయులు ,సురేందర్ రెడ్డి బాల ప్రకాష్ ,శ్రీనివాస్, అశోక్ గౌడ్, నరసింహులు గౌడ్, శ్రీదేవి, సురేష్ గౌడ్, శ్రీశైలం ,మస్తాన్వలి ,యాదగిరి, మంగ మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి విద్యార్థిని విద్యార్థుల ందరికీ అన్న ప్రసాద వితరణ చేసినటువంటి వారు అంసాన్పల్లి కన్నోజు వరలక్ష్మి బ్రహ్మయ్య చారి చారిటబుల్ ట్రస్ట్ రామాయంపేట వీరికి కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు అందరూ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.




జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
14-09-2024




# గాంధీ పాలన కాదు.. గాడ్సే పాలన

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడి హేయమైన చర్య**

**తెలంగాణలో అప్రకటిత ఎమర్జెన్సీ**

**ఇందిరమ్మ రాజ్యమంటే ఆరాచకమా...?**

**అరికేపూడి గాంధీ, ఆయన అనుచరుల పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి**

**దాడికి సహకరించిన పోలీసుల పేర్లు పింక్ బుక్ లో ఎక్కిసున్నాం**

**వచ్చేది కేసీఆర్ పాలనే.. అందరి లెక్కలు తెలుస్తాం**

**పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తే పింక్ బుక్కు మైంటైన్ చేస్తాం**

**ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత గాంధీ పాలన కాకుండ గాడ్సే పాలన కొనసాగుతున్నదని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ గూండాలు జరిపిన దాడి హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఇందిరమ్మ హాయంలో దేశంలో ప్రకటిత ఎమర్జెన్సీ విధిస్తే రేవంత్ రెడ్డి హయాంలో తెలంగాణ లో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. సిద్ధిపేటలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి, ఖమ్మంలో వరద బాధితులను పరామర్శించడానికి వెళ్లిన హరీష్ రావు తో సహా బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ రౌడీల దౌర్జన్యం, ఈ రోజు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై జరిగిన దాడులు రేవంత్ రెడ్డి సర్కారు దురాగతాలకు నిదర్శనమని ఆయన పేర్కొంటూ ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా..? అని నిలదీశారు. కూకట్ పల్లి నుంచి గూండాలు, రౌడీసీటర్ల తో కలిసి 20 కార్లలో అరికేపూడి గాంధీ మిట్ట మధ్యాహ్నం వీధుల్లో స్వైరవిహారం చేస్తూ కౌశిక్ రెడ్డి పై హత్యాయత్నం చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. గాంధీ జరిపిన దాడిని పర్యవేక్షించి రూల్ ఆఫ్ లా ఉల్లంఘనకు పాల్పడిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కొమ్ముగాసిన పోలీసుల పేర్లు పింక్ బుక్ లో ఎక్కిస్తున్నామని ఆయన తెలిపారు. వచ్చేది కేసీఆర్ పాలనేనని అందరి లెక్కలు తెలుస్తామని ఆయన హెచ్చరించారు. అరికేపూడి గాంధీపై, ఆయన అనుచరుల పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## 108 అంబులెన్స్ లో మహిళ ప్రసవం



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓ మహిళ 108 అంబులెన్స్ లో ప్రసవించింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మోపాల్ మండలంలోని కాల్పోల్ తండాకు చెందిన సోని అనే మహిళ పురిటి నొప్పులతో బాధపడుతూ 108కు ఫోన్ చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న అంబులెన్స్ లో గర్భిణీ సోనిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే నొప్పులు అధికం కావడంతో 108 సిబ్బంది ఈఎంటి రాములు, పైలెట్ సహాయంతో ప్రాథమిక చికిత్స అందించారు. దీంతో ఆ మహిళ సుఖ ప్రసవంతో ఆడ శిశువుకు జన్మనిచ్చింది. ప్రసవం అనంతరం తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నట్లు 108 సిబ్బంది తెలిపారు. తల్లి బిడ్డలకు మెరుగైన చికిత్స కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.

## వినాయక మండపాల్లో అన్నదానం

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో 7వ రోజు నిర్వాహకులు భక్తులకు అన్నదాన నిర్వహించారు. ఈమేరకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ప్రసాద వితరణ కార్యక్రమా లు చేపడుతున్నారు. ఈక్రమంలో ఎడపల్లి మండల కేంద్రంలోని బొర్ర గణేష్ ఆలయం వద్ద నిత్యాన్నదాన కార్యక్రమం గ్రామ యువకుల ఆద్వర్యం నిర్వహిస్తున్నారు.ఒక్కో భక్తుడు అన్నదాన కార్యక్రమాలకు చేయూత అందిస్తున్నారు.జాన్కంపేట్ గ్రామంలో జండాగల్లీ, పెద్ద హనుమాన్ ఆలయం వద్ద, పతంజలి యోగా కేంద్రంలలోని గణేష్ మండపంలో నిర్వాహకులు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అలాగే వివిధ గ్రామాల్లో కొలువుదీరిన గణేష్ మండపాల్లో అన్నదాన కార్యక్రమాలు,కుంకుమ పూజలు నిర్వహించారు.

## చల్మెడలో ఘనంగా గణపతి నిమజ్జనం

టైమ్స్ ఆఫ్ వార్త –మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా చల్మెడ గ్రామంలో శుక్రవారం దినం మంచిరోజు కావడం తో గ్రామం లో అంగ రంగా వైభోవంగా వినాయకుల నిమ్మజనం కార్యక్రమమని స్థానిక తిరుమల స్వామి గుడి వద్ద గల సోమా చెరువులో ఘనంగా వినాయక నిమ్మజనం చిన్నపిల్లలా నృత్యాలు ఆటపాటలతో తీసుకెళ్లి నిమ్మజనం చేశారు. ఈ వేడుకలో బైండ్ల రేవంత్ కుమార్, బైండ్ల సహస్ర, బైండ్ల స్రవంతి, లక్ష్మి, రాజు, ఎల్లం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. భాద్రపదమాసంలో ఎటుచూసినా పచ్చదనమే కనిపిస్తుంది. ఆ ప్రకృతిలో తిరగడమే ఓ పండుగలా తోస్తుంది. సృష్టికి కారణమైన శక్తికి ప్రతిరూపంగా, ఆ వాతావరణం నిలుస్తుంది. ఆ శక్తిని తల్చుకుంటూ, తమ జీవితాలు ఎలాంటి ఆటంకాలూ లేకుండా ముందుకు సాగిపోవాలనుకుంటూ... విఘ్నాధిపతి అయిన వినాయకుడిని కొలుచుకుంటాము. అదే వినాయక చవితి! వినాయక చవితి సంప్రదాయం యావత్తూ, ప్రకృతికి అనుగుణంగానే సాగుతుంది. నదులలోను, వాగులలోను దొరికే ఒండ్రుమట్టితో ఆ స్వామి ప్రతిమను రూపొందిస్తాము. ఏకవింశతి పత్రపూజ పేరుతో 21 రకాల ఆకులతో ఆయనను కొలుస్తాము. ఇలా కొలుచుకున్న స్వామిని, ఆయనను పూజించిన పత్రితో సహా నిమజ్జనం చేస్తాము. సృష్టి, స్థితి, లయలనే మూడు దశలూ ఈ పూజలో కనిపిస్తాయి. ఈ మూడింటికీ విరుద్ధంగా పూజ సాగిందంటే... అందులో ఏదో కృత్రిమత్వం మొదలైందనే అర్థం.వినాయకుడి పూజ కోసం మట్టి విగ్రహం, పత్రాలు ఉపయోగించడం వెనక మరో కారణం కూడా కనిపిస్తుంది. ఒండ్రు మట్టిలోనూ, పత్రాలలోనూ ఔషధి గుణాలు ఉంటాయి. గణపతికి చేసే షోడశోపచార పూజలో భాగంగా మాటిమాటికీ ఈ విగ్రహాన్నీ,



పత్రాలనూ తాకడం వల్లా... వాటిలోని ఔషధి తత్వం మనకి చేరుతుంది. పూజ ముగిసిన తర్వాత ఓ తొమ్మిది రోజుల పాటు ఆ విగ్రహాన్నీ, పత్రాలనూ ఇంట్లో ఉంచడం వల్ల... చుట్టూ ఉన్న గాలిలోకి ఆ ఔషధి గుణాలు చేరతాయి. ఇలా తొమ్మిది రోజుల పాటు విగ్రహాన్నీ, పత్రాలనీ ఇంట్లో ఉంచుకున్న తర్వాత.... దగ్గరలో ఉన్న జలాశయంలో కానీ బావిలోకానీ నిమజ్జనం చేస్తాము. ఈ క్రతువులో ఎక్కడా ఎలాంటి శేషమూ మిగలదు. అంతేకాదు! వినాయక చవితి నాటికి వర్షాలు ఊపందుకుంటాయి. వాగులూ, నదులూ ఉధృతంగా ప్రవహిస్తూ ఉంటాయి. అలాంటి సమయంలో తీరం వెంబడి మట్టి విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల వరద పోటు తగ్గే అవకాశం ఉంటుంది. పైగా ఈ కాలంలో ప్రవహించే నీటిలో క్రిమికీటకాలు ఎక్కువగా ఉంటాయని అంటారు. నిమజ్జనంలో విడిచే పత్రితో నీరు కూడా క్రిమి రహితంగా మారిపోతుందన్నది పెద్దల మాట. అందుకేనేమో! నిమజ్జనం చేసే ఆచారం ఉన్న దసరా, బతుకమ్మ పండుగలు కూడా వర్షరుతువులోనే వస్తాయి.

**పిసిసి అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి భారీగా హాజరుకావాలని**

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



ఈ నెల 15న హైదరాబాద్ లో జరిగే పీసీసీ అధ్యక్ష పదవి బాధ్యతలు స్వీకరించనున్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి భారీగా తరలిరావాలని డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునీగా మహేష్ కుమార్ గౌడ్ ను నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈనెల 15వ తేదీన హైదరాబాద్లోని గాంధీభవన్ లో మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకోవడం జరుగుతుందని, చిన్న కార్యకర్త స్థాయి నుంచి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షునీగా ఎదిగిన మహేష్ కుమార్ గౌడ్ మన జిల్లా వాస్తవ్యుడు కావున జిల్లా నుంచి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి భారీ ఎత్తున కార్యకర్తలు, ప్రజలు తరలి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మోహన్ రెడ్డి కోరారు. 15వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు గాంధీభవన్ లో మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరిస్తున్నారని, అక్కడికి వెళ్లడానికి జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ బాధ్యులు ఆధ్వర్యంలో మండలాల అధ్యక్షులు ఆధ్వర్యంలో జన సమీకరణ జరుగుతుందని, ఎప్పటికప్పుడు నియోజకవర్గ బాధ్యులను నాయకులు సంప్రదించాలని మానాల మోహన్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహర్ బిన్ హందన్, గడుగు గంగాధర్, బట్టు వేణు రాజ్, ప్రీతం, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కొనసాగుతున్న బీజేపీ సభ్యత్వ నమోదు..

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో బీజేపీ నాయకులు శుక్రవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈసందర్భంగా వడ్డేపల్లి, జాన్కంపేట్ గ్రామాల్లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలోఅసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ పాల్గొని నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... సభ్యత్వ నమోదులో మండలాన్ని మొదటి స్థానంలో నిలిపేలా కృషి చేస్తామన్నారు.ప్రతి గ్రామాల్లో తిరుగుతూ బిజెపి నమోదు సభ్యత్వ కార్యక్రమానికి ప్రతి ఒక్క కార్యకర్త శాయశక్తుల కృషి చేయడం అభినందనీయమని అన్నారు.గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుబ్యాంకు గణనీయంగా పెరిగిందని స్థానిక ఎన్నికల్లో సైతం బీజేపీ పార్టీ సత్తా చాటుతామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్, ప్రేమ్ కుమార్,రాకేష్, ఆంజనేయులు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీలలో ఓటరు జాబితా...



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంతో పాటు 17గ్రామ పంచాయతీల లో శుక్రవారం గ్రామ పంచాయతీ స్థానిక ఎన్నికలలో భాగంగా ఓటరు జాబితాను వార్డుల వారిగా ప్రచురించడం జరిగిందని ఆయా గ్రామాల కార్యదర్శులు తెలిపారు. గ్రామ ప్రజలు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నోటీసు బోర్డులపై ఉంచిన ఓటరు జాబితాను పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు, తప్పులు ఉంటే గ్రామ కార్యదర్శిలకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మురుగునీరు ఇళ్లల్లోకి వస్తున్నాయి జర పట్టించుకోండి సారు..

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)




సూర్యాపేట జిల్లా మద్దిరాల మండల కేంద్రం స్థానిక రామాలయం వీధిలో ఇండ్ల లోకి మురుగు నీరు చేరి స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. నూతనంగా ఏర్పాటు చేసిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నుంచి వచ్చే వ్యర్థ మురికినీరు ఇండ్లలోకి చేరుతుంది అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధిలో మురుగు కాలువ నిర్మించకపోవడంతో డైరెక్ట్ గా ఇండ్లలోని హౌస్ లలోకి చేరి నీరు కలుషితం అవుతుంది. మురుకు నీరు వల్ల సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నామని, అనారోగ్యం బారిన పడుతున్నామని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తక్షణమే మురుగు కలువ నిర్మించాలని వేడుకుంటున్నారు.

## అలీసాగర్ రిజర్వాయర్లో పెద్దఎత్తున చేపలు పడుతున్న యువకులు...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని అలీసాగర్ రిజర్వాయర్ దిగువ ప్రాంతంలో చేపలు పట్టేందుకు యువత పోటీపడ్డారు.ఈ దృశ్యం శుక్రవారం ఎడపల్లి మండలంలోని అలీసాగర్ రిజర్వాయర్ గేట్ల వద్ద కనబడడంతో టైమ్స్ ఆఫ్ వార్త క్లిక్ మనిపించింది. ఇటీవల భారీ వర్షాలతో అలీసాగర్ రిజర్వాయర్ గేట్లను ఎత్తారు.దీంతో వరదనీటితో పాటు రిజర్వాయర్ లోని చేపలు సైతం దిగువకు వచ్చాయి. దీంతో అలీసాగర్ చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన పలువురు పెద్దఎత్తున చేరుకొని అలీసాగర్ గేట్ల దిగువన నిలిచిపోన వరదనీటి సంపులో చేపలు పట్టేందుకు ఇలా చుట్టూ ఉన్న గోడపై కూచొని చేపలు పట్టారు. ప్రతిరోజూ ఇలాగే కాలక్షేపానికి చేపలు పడుతూ ఉంటామని ఆ యువకులు పేర్కొన్నారు.



## ఈ నెల 28న లోక్ ఆదాలత్..

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



బోధన్ కోర్టులో ఈనెల 28న లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు కోర్టు అధికారులు వెల్లడించారు. శుక్రవారం బోధన్ లోని కోర్టులో పరిష్కరించడానికి వీలుగా ఉన్న క్రిమినల్ కేసుల గురించి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డివిజన్ లోని క్రిమినల్ కేసుల గురించి పోలీసు అధికారులను న్యాయ మూర్తులు అడిగి తెలుసు కున్నారు. లోక్ అదాలత్ లో అనేక కేసులు పరిష్కారం అవుతున్నాయని ఆ దిశగా అధికారులు ఇద్దరి మధ్య సయోధ్య కుదిర్చి కేసులు పరిష్కారం అయ్యేలా లోక్ అదాలత్ ను వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశం లో న్యాయ మూర్తులు రవికుమార్, అజయ్ కుమార్, పూజిత, సాయి శివ ల తో పాటు, ఏపీపీ సమ్మయ్య, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066





## బిఆర్ఎస్ ఎమ్మెల్యేపై దాడి చేయడం హేయమైన చర్య

**టైమ్స్ ఆఫ్ వార్త -జాజిరెడ్డిగూడెం**



హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ,తన అనుచరులు దాడి చేయడం హేయమైన చర్య అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ జడ్పిటిసి దావుల వీర ప్రసాద్ యాదవ్ అన్నారు.ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులపై దాడులు చేస్తుందన్నారు.తెలంగాణ ఉద్యమంలో అనేక కేసులు,నిర్బంధాలు ఎదుర్కున్న గులాబీ సైనికులు మీ దాడులకు బయపడరన్నారు. కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడిచేసిన వ్యక్తులపై హత్యా యత్నం కేసులు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు.పాలనను గాలికి వదిలి, హైడ్రా పేరుతో హడావిడి చేస్తున్నారని మండి పడ్డారు.రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో రోజు విద్యార్థులు చనిపోతున్న పట్టించు కోవడం లేదని విమర్శించారు. కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసు కమిషనర్ కార్యాలయంలో శాంతి యుతంగా నిరసన చేపట్టిన మాజీ మంత్రి హరీష్ రావు, బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టును ఆయన ఖండించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దీనబందుకాలనీలో అంబరాన్నంటిన గణపతి నవరాత్రి ఉత్సవాల సంబరాలు

**సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అమితంగా ఆకట్టుకున్నాయి..**

**బాలల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణ...**



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

దీనబందుకాలనీ సెంటర్‌లో సిద్ధి వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద నవరాత్రి ఉత్సవాల సంబరాలు అంబరాన్నంటాయి. గత 23 సంవత్సరాలుగా సిద్ధి వినాయక భక్త బృందం వారు చవితి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలు, నియమ నిబంధనలతో నిర్వహిస్తున్నారు. గణనాథుని మండపం వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అమితంగా ఆకట్టుకున్నాయి. సాంప్రదాయబద్ధంగా చిన్నారి బాలబాలికలు ఆడి పాడి సందడి చేశారు. బాలల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రంగులను వెదజల్లే హరివిల్లు, దేదీప్యమానంగా వెలుగొందిన లైట్ల మధ్య చిన్నారుల నృత్యాలు, ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. వేద పండితుల పూజ కార్యక్రమాల అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సిద్ధి వినాయక భక్త బృందం వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జి ఎస్ ఆర్ ఆంజనేయులు, సుద్దపల్లి సుధాకర్, సిద్ధి వినాయక భక్త బృందం, కాలనీ వాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు...

## విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:**

నేడు విద్యుత్ సరఫరాలో స్వల్ప వ్యవధిలో అంతరాయం ఏర్పడుతుందని హయత్ నగర్ విద్యుత్ ఏఈ బి ఆంజనేయులు తెలిపారు. 11 KV ఫీడర్‌లో కొత్త సర్వీస్ కనెక్షన్‌లను విడుదల చేయడా నికి క్రింది ఫీడర్‌లో కొన్ని చిన్న నిర్వహణ పనులను నిర్వహించడానికి 33/11KV మదర్ డెయిరీ SSనుండి వెలువడే 11 సీతారాంపురం ఫీడర్,11:00 గంటల నుండి 11:30 గంటల వరకు.ప్రభావిత ప్రాంతాలు:సత్య నగర్, కొలన్ శివ రెడ్డి, వసంత్ నగర్, మహేశ్వరి నగర్,సిద్ధివినాయక్ నగర్ మరియు పరిసర ప్రాంతాలు. 33/11KVహయత్‌నగర్ నుండి వెలువడే 11KV హయత్‌నగర్ ఫీడర్, మధ్యాహ్నం12:00 గంటల నుండి 12:30 గంటల వరకు. ప్రభావిత ప్రాంతాలు పాత హయత్‌నగర్, ఉసోదయ కాలనీ, కష్‌బాగ్, అయ్యప కాలనీ మరియు పరిసర ప్రాంతాలు. వీరబద్రనగర్ ఫీడర్ 33 నుండి 11KV మదర్ డెయిరీ %బూ. %13:30 గంటల నుండి 14:00 గంటల వరకు.ప్రభావిత ప్రాంతాలు:సుభోదయ కాలనీ, సుబ్రమణ్య కాలనీ, సూర్యనగర్, వీరబద్రనగర్, పుకట్ నగర్ మరియు పరిసర ప్రాంతాలు.వినియోగదారులందరూ పైన పేర్కొన్న వ్యవధిలో విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించవలసిందిగా ఏఈ ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు.

## గణనాధుని సన్నిధానంలో అన్నదానం

**ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పార్శి ప్రకాష్ గుప్తా**

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

గణనాధుని ప్రతిమను ఏర్పాటు చేసి నవరాత్రులు అత్యంత భక్తి శ్రద్ధలతో కొలుస్తూ చేపట్టే వేడుకల్లో భాగంగా విఘ్నేశ్వరుని సన్నిధానంలో అన్నదానం ఏర్పాటు చేయడం మహాభాగ్యమని జగద్గిరిగుట్ట శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తా అన్నారు. జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘంలో యూత్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రకాష్ గుప్తా ప్రారంభించారు . 2006 నుండి ప్రతి ఏడు వినాయక మండపంలో అన్నదాన కార్యక్రమం తో పాటుగా ఇతర పూజ కార్యక్రమాలకు సహకరిస్తున్న బాదం కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా ప్రకాష్ గుప్తా అభినందించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి తెరాల శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి దొంతుల అన్నయ్య గుప్తా మహిళా విభాగం మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు కొత్తూరు రజిని జగద్గిరిగుట్ట సంఘం అధ్యక్షురాలు డి జయశ్రీ , ప్రధాన కార్యదర్శి



మేఘమాల, కోశాధికారి లత యూత్ విభాగం అధ్యక్షులు పబ్బ నరేష్ కుమార్ గుప్తా, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ గుప్తా , కోశాధికారి రమాకాంత్ సంగం రాజయ్య గుప్తా తో పాటుగా అన్నదాతలు బాదం రుక్మాంగధర్ గుప్త, జూలూరి రమేష్ గుప్తా, బాదం రామకృష్ణ గుప్తా, బాదం శంకర్ గుప్తా తో పాటుగా సంఘం వివిధ విభాగాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## సిపిఐ(ఎం) పార్టీ నాయకులు సీతారాం ఏచూరి సేవలు చిరస్మరణీయం

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:**

20 దశాబ్దాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్ లో ఎన్నో ఉద్యమాలు నిర్మించి కార్మిక కర్షక మధ్య తరగతి ప్రజల సమస్యలపై ఎన్నో అలుపెరుగని పోరాటాలు చేసిన మహా నాయకులు సీతారాం ఏచూరి అని, ఆయన మరణం వామపక్ష పార్టీల ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి విచారం వ్యక్తం చేశారు. అబ్దుల్లా పూర్ మెట్ మండలం రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ 3 లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సిన కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేసి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్, వట్టి నవనీత, కాటి అరుణ, పొన్నాల యాదగిరి, మధు, దాసరి ప్రసాద్, ధూపం నిరంజన్, సైదులు, సుజాత, దేవమ్మ, ఆవుల యాదగిరి, భూక్య వినోద్, క్రాంతి, సుభద్ర, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశ్నించే గొంతుకలను నిర్బంధిస్తారా

**రాష్ట్రంలో మిలిటెంన్సి పాలనను తలపిస్తుంది**

**రాష్ట్రంలో మహిళలు పుస్తెలు తాకట్టు పెట్టుకునే దుస్థితి ఏర్పడింది**

**ఎమ్మెల్యే అరికపూడి గాంధీ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి**

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి**

**టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన మిలిటెంన్సి పాలనను తలపించే విధంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, ఆరోపించారు. శుక్రవారం చంద్రుగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు (బాబు) అధ్యక్షతన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం అమలు కానీ 420 హామీలను మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చారన్నారు. అధికారంలోకొచ్చి పది నెలలు గడుపుతున్న కనీసం ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన హామీలను ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులపై, ఎమ్మెల్యేలపై, నాయకులపై భౌతిక దాడులకు ఉసగులపటం, పోలీసులతో నిర్బంధించడం, ప్రశ్నించే గొంతుకను అణిచివేయడం, తిరిగి ప్రశ్నించిన వారిపైనే తప్పుడు కేసులు పెట్టడాన్ని చూస్తుంటే ఇది ముమ్మాటికి మిలిటెంన్సి పాలనలను తలపిస్తుందన్నారు. రాష్ట్రంలో ఎంతో మంది రైతులు రుణమాఫీ కాక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. వ్యవసాయానికి ప్రభుత్వం నుంచి పెట్టుబడి సాయం ఇవ్వకపోవడం దానికి తోడు బ్యాంకులో రుణాలు కూడా ఇవ్వననడంతో రైతులు వారి బార్యా మెడలల్లో ఉన్న పుస్తెలు తాకట్టుపెట్టి వ్యవసాయం కోసం రుణాలు తీసుకుంటున్నారని. ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి ఈ పదేళ్లలో కెసిఆర్ పాలనలో ఎక్కడా చూడలేదు అన్నారు. అధికారం చేతిలో ఉంది కదా అని చెప్పి ఇష్టానుసారంగా వ్యవహరించడం ద్వారా రాష్ట్రానికి ఉన్న ఇమేజ్ దెబ్బ తీసేలా ఉందన్నారు. ఇప్పటికే హైదరాబాదుకు ఉన్న ఖ్యాతి, బ్రాండ్ ఇమేజ్ కు భంగం వాటిల్లిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తన అనుచరులతో వెళ్లి భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా ఇంటిపై దాడి చేసి హత్యాయత్నానికి ప్రయత్నించారని. దీనిపై పోలీసులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు గా వ్యవహరించడం చూస్తుంటే



ఇది ముమ్మాటికి రేవంత్ రెడ్డి కొత్రేనని అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అతని అనుచరులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని. ప్రశ్నించే గొంతుకులను నిర్బంధించే ప్రక్రియలను మానుకోవాలని సూచించారు. లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం బండారం బయటపెడతామని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీకి ఉద్యమాలు, కేసులు, అరెస్టులు, నిర్బంధాలు, కొత్త కాదని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ఎలా కాపాడుకోవాలో మాకు తెలుసునని హితవు పలికారు. మీడియా సమావేశానికి ముందు సీపీఎం పార్టీ జాతీయ నాయకులు పోలిట్ బ్యూరో సభ్యులు ఏచూరి సీతారాం మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి. ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, గానుగపాడు సొసైటీ డైరెక్టర్ ఉన్నం నాగరాజు, గుంపెన సొసైటీ మాజీ చైర్మన్ జిల్లా నాయకులు మేడా మోహన్ రావు, మండల యువజన సంఘం అధ్యక్షుడు గుగులోత్ ప్రవీణ్ ప్రకాష్ నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చాపలమడుగు రామరాజు, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు పాండ్ల అంజన్ రావు, ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కేలోతు శ్రీనివాస్ నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెం వెంకటేశ్వర్లు,దామరచర్ల గ్రామ శాఖ కార్యదర్శి సానిక మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఏచూరి సీతారాంకు ఘన నివాళి

**టైమ్స్ ఆఫ్ వార్త-జాజిరెడ్డిగూడెం**



భారతదేశ కమ్యూనిస్టు నేత అఖిలభారత దేశ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏచూరి సీతారాంకు జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అర్వపల్లి చౌరస్తాలో పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఈదుల వీరపాపయ్య వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎర్రజెండా ఉద్యమ నేపథ్యంలో ఎందరో మహా నాయకులని చూశాం. కానీ ఏచూరి లాంటి ఆలోచన శక్తి గల నాయకుడు లేని లోటు తీరనిదని ఈ దేశానికి సీతారాం ఏచూరి లేకపోవడం చాలా బాధాకరమని భారతదేశంలోనే కమ్యూనిస్టు మేధావిగా గుర్తొందిన వారు అనారోగ్యంతో మరణించడం బాధాకరమని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ కేంద్ర కమిటీకి మరియు తెలంగాణ రాష్ట్ర కమిటీకి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీతారాం ఏచూరి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి పూలాభిషేకం చేసి ఘనంగా నివాళులు ఇచ్చారు రాష్ట్ర ఉపాధ్యక్షులు నక్కల సురేందర్, అడ్వకేట్ సిర్పంగి నరసింహా, అడ్వకేట్ శతకోటి వెంకన్న, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కట్టా నరసింహ, ఆనంద్, బూర్గుల ప్రభాకర్, పడిశాల వీరయ్య,వేల్పుల వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## గాజులు చీరల సంస్కృతి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నుండే మొదలవ్వాలి

**-అశ్వరావుపేట నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పజిల్ బక్షి**

**టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ**



ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నుండే చీరలు, గాజుల సంస్కృతి మొదలవ్వాలని అశ్వరావుపేట నియోజక వర్గం సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పజిల్ బక్షి ఆరోపించారు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలు గాజులు, చీరలు వేసుకోవాలన్న కౌశిక్ రెడ్డి మాటలపై పజిల్ బక్షి ఘాటుగా స్పందించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో భార్యను, కూతుర్ని అడ్డుపెట్టుకొని కౌశిక్ రెడ్డి శవయాత్ర రాజకీయం చేసి గెలిచిన నువ్వు ఇతర ఎమ్మెల్యేలను గురించి మాట్లాడేది లేదన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం 38 మంది ఇతర ఎమ్మెల్యేలను అంగట్లో పశువుల్లాగా కొన్నందుకు ముందు కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావుకు గాజులు, చీరలు పంపించాలని కోరారు. గాజులు, చీరల సంస్కృతి హుజురాబాద్ నియోజకవర్గం నుండి ప్రారంభించాలని ప్రజలు కోరుకుంటున్నారని అందుకు కౌశిక్ రెడ్డి సిద్ధంగా ఉండాలని ఆయన ఆరోపించారు.

## గణేష్ నిమజ్జనానికి నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి...

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**



నవరాత్రులలో విశేషంగా పూజలందుకొన్న గణేశుని నిమజ్జనానికి గ్రామ పంచాయతీలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎడపల్లి మండలంలో 9వ,11వ రోజు గణేష్ నిమజ్జనోత్సవం పురస్కరిం చుకొని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది స్థానిక చెరువుల వద్ద ట్రాక్టర్లతో చదును చేస్తున్నారు. గ్రామాలలో నిమజ్జన శోభాయాత్రలు నిర్వహించే ప్రధాన రోడ్ల పై ఏర్పడ్డ గుంతలను డస్ట్ ,మొరంతో పూడ్చారు..ఎలాంటి అపశృతి జరగకుండా గణేష్ నిమజ్జన శోభాయాత్ర నిర్వహించు కోవాలని ఆయా గ్రామాల కార్యదర్శులు కోరారు.

## అవోపా రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలిగా వందనపు శిల్ప నియామకం..

**రాష్ట్ర అధ్యక్షులు శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసీన శిల్ప..**

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా) తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం నూతన అధ్యక్షురాలిగా వందనపు శిల్ప నియమితులయ్యారు. రాష్ట్ర కోశాధికారిగా వ్యవహరిస్తున్న శిల్ప ను శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా నియమిస్తూ ఆమెను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా తనను అధ్యక్షురాలిగా ఎన్నుకోవడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ కు శిల్ప ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అధ్యక్షురాలిగా తన బాధ్యత మరింత పెరిగిందని మహిళా విభాగంలో మరింత బలోపేతం చేస్తానని ఈ సందర్భంగా శిల్ప తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు విజయలక్ష్మి ఇతర మహిళా విభాగం సభ్యులు పాల్గొన్నారు...

## సీఎంఆర్ చెక్కులు పంపిణీ

**టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ**



చంద్రుగొండ మండలానికి సంబంధించిన సీ.ఎం.ఆర్. ఎఫ్ చెక్కులను మండల నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
14-09-2024



## ఎమ్మెల్యే గాంధీ ఏ పార్టీలో ఉన్నారో స్పష్టంగా చెప్పండి..?

**కార్పొరేటర్ రోజా దేవి రంగారావు**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ నివాసంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి బయలుదేరిన వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. కార్పొరేటర్ రోజాదేవి మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చిన నేపథ్యంలో శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి బయల్దేరుతుంటే పోలీసులు మా ఇంటి దగ్గరికి వచ్చి మేమే మిమ్మల్ని స్వయంగా ఎమ్మెల్యే గాంధీ ఇంటి దగ్గరికి తీసుకువెళ్తామని చెప్పి పోలీసు వాహనం లోకి ఎక్కించుకొని మార్గమధ్యంలో దారి తప్పించి అల్లాపూర్ పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చారు. మమ్మల్ని కాకుండా బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులను, ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను కార్పొరేటర్లను ముఖ్య నాయకులను ఉదయం నుంచి ఇంట్లో నుంచి బయటికి రాకుండా హౌస్ అరెస్ట్ చేయడం చాలా దారుణమని అన్నారు. శేర్లింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ స్వయంగా మీడియాతో మాట్లాడుతూ మీటింగుకు రావచ్చు కుర్చీలు వేసాను బ్రేక్ఫాస్ట్ అరేంజ్ చేశాను అని ఆయన నోటితోనే చెప్పి పోలీసులతో ఇలా మమ్మల్ని మా మాజీ మంత్రులను మా ఎమ్మెల్యేలను మా ఎమ్మెల్సీలను అరెస్టు చేయించి ఆ కుర్చీలలో టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినా ఎమ్మెల్యేలని కార్పొరేటర్ లని నాయకులని కూర్చోబెట్టడం ఇంత వరకు న్యాయమన్నారు.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడికి పాల్పడ్డ వారిని అరెస్టు చేయకుండా బీఆర్ఎస్ పార్టీ సమావేశానికి బయలుదేరుతున్న మమ్మల్ని మ నాయకులని కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేసి సమావేశాలకు అడ్డుపడడం చాలా దారుణమని అన్నారు. ఎమ్మెల్యే ని ఒకటే ప్రశ్నిస్తున్నాం మీరు ఏ పార్టీలో ఉన్నారో స్పష్టంగా చెప్పండి ఒకవేళ బిఆర్ఎస్ లో ఉంటే పార్టీ కండువా కప్పుకోవాలి అని అడగడం తప్పా , దానికి సమాధానం చెప్పకుండా గుండాలను పెట్టి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి పై దాడి చేయడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, ఆంజనేయులు, పర్వతాల సతీష్ కుమార్, నర్సిమ్మ రెడ్డి, కొండల్ రావు,మాధవి, తార, విక్రమ్,జగన్,కిరణ్,మధు, ప్రవీణ్, రవి, హరీష్, నవీన్, చేరన్,సంతోష్,విష్ణు, సిహెచ్ సంతోషం, హరీష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ భేదాలు సృష్టించవద్దు..

**అహంభావంతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడిన మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలి : జగదీశ్వర్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ప్రాంతీయ భేదాలు తీసుకువచ్చి హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని దెబ్బతీసే కుట్ర చేస్తున్న ఎమ్మెల్యేలు, దయచేసి ప్రజా సమస్యలపై పోరాడండి కానీ ఇలా చిల్లర రాజకీయాలు చేయవద్దు అని విజ్ఞప్తి చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు ఏ.రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం చేసిన 7లక్షల కోట్ల అప్పును తీరుస్తూనే, రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వనికి సహరించాలి కానీ,సొంత ఇమేజ్ పెంచుకోవడానికి ఇలాంటి కించపరిచే మాటలు మాట్లాడం చాలా సిగ్గు చేటు అని అన్నారు.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏనాడు ఇలాంటి సంఘటలను చూడలేదు అని, బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఉన్న శాంతి భద్రతల గురించి ఎప్పుడైనా మాట్లాడారా అని అన్నారు. ప్రాంతీయ భేదాలు తీసుకువచ్చి ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడడం సబబు కాదని,ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని కోరారు, అందరి సహకారంతోనే హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని సొంతం చేసుకుందని, మహిళలను అవమానిస్తూ, సంఘ విద్రోహ శక్తిగా మారుతున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తక్షణమే రాష్ట్ర ప్రజలకు, మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీని రెండు దఫాలు గెలిపిస్తే,తెలంగాణ ప్రజలను ఆగం చేసి, దోచుకు తిన్నారు.మీ అహంకారాన్ని అణచివేయడానికి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారాన్ని ఇచ్చారని గుర్తుచేశారు.. అధికారం పోతే ఇంత దిగిజరిపోవాలా, మీ ఓటమిని అంగీకరించకుండా ఇంకెన్నాళ్ళు ఈ నాటకాలు, ఇకనైనా ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహించి, ప్రజలు ఏర్పరుచుకున్న ప్రజా ప్రభుత్వం పై బురద జల్లడం మానేసి,మీరు చేసిన తప్పులకి ప్రాయశ్చిత్తం చేసుకోండి అని తెలిపారు..ఏమేం తప్పులు చేశారో తెలుసుకుని సరిదిద్దుకోవాలి కానీ..మీ తప్పుల్ని కప్పి పుచ్చుకోవడానికి,మిమ్మల్ని మీరు సమర్థించుకోవడానికి ఇలాంటి కారణాలు చెప్పి దుష్ప్రచారం చేయడం నిజంగా హాస్యాస్పదం అని అన్నారు.

## గణపతికి ప్రత్యేక పూజలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:



గురువు విద్యను బోధించడమే కాదు విద్యార్థులకు చదువు ఆరోగ్యంతో పాటు సకల భాగ్యాలు కలగాలని ఉపాధ్యాయులు గణపతి నవరాత్రి పూజలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థుల ఉండగా, వారికి చదువు, ఆరోగ్యం బాగుండాలని గణపతి నవరాత్రి పూజలో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉపాధ్యాయురాలు మమత తన సొంత ఖర్చుతో రుచికరమైన భోజనము, పండ్లు ప్రసాదంగా చేయించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో ఆప్యాయంగా అందించారు. పిల్లల పట్ల ఉన్న ప్రేమ చూసిన విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కిరణ్ కుమార్ రెడ్డి, పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు వెంకటాచారి, ఉపాధ్యాయుల బృందం మమత, జ్యోతి, లత, ప్రమోదిని, సౌజన్య, రమేష్, సంధి బుచ్చిరెడ్డి, పట్టాపురం బిక్షపతి, ఎనగందుల మహేందర్, పిడుగు అశోక్, కులసిద్దు సోమయ్య, విద్యార్థిని విద్యార్థులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**ప్రజలకు ఆటంకాలు సృష్టించకుండా, సామరస్యంగా జరుపుకోవాలి**

**ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలి**

**అడిషనల్ డీసీపీ పి. సత్యనారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




రానున్న మీలాద్ ఉల్ నబి, గణేష్ నిమర్జనం వేడుకలు పురస్కరించుకొని మండపాల నిర్వాహకులు, వివిధ మత పెద్దలు, స్థానిక నాయకులు, నిర్వాహకులతో బాలానగర్ సీఐ నవీన్ కుమార్ పీస్ కమిటీ సమావేశం బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు ముఖ్య అధితులుగా హాజరైనారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో మీలాద్ ఉల్ నబి పర్వదినం, వినాయక నిమజ్జనం శాంతిభద్రతల నేపథ్యంలో శాంతి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పండుగలను ప్రశాంత వాతావరణంలో ఎటువంటి సమస్యలు, ప్రజలకు ఆటంకాలు సృష్టించకుండా, సామరస్యంగా జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని బాలానగర్ అడిషనల్ డీసీపీ సత్యనారాయణ సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ఇతరుల మనోభావాలను గౌరవిస్తూ శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. అందుకు అన్ని వర్గాల వారు పోలీసులకు సహకరించాలన్నారు. గణేష్ మండపాలను ఏర్పాటు చేసినా వారు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిమ్మర్జనం రోజున తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గణేష్ నిమర్జనం వేడుకలలో డీజే సౌండ్ నిషేధించామని తెలిపారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో బాలానగర్ సీఐ పి. నవీన్ కుమార్, డిఐ బి. నాగి రెడ్డి, ఎస్ఐలు హాజీ మియా, మాకబూల్ పాషా, రాంనారాయణ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నార్మాక్ మదర్ డెయిరీ పాలకవర్గ సభ్యుల ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారుల హవా

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:





నార్మాక్ మదర్ డెయిరీ పాలకవర్గ సభ్యుల ఎన్నికలు హయత్ నగర్ లోని ఎస్ వి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సంబంధించి 4, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సంబంధించి 2 మొత్తం 6 పాలకవర్గ స్థానాలలో ఎన్నికలు నిర్వహించగా,అధికార ప్రతిపక్ష పార్టీలు తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో ఓటర్లుగా ఉన్న పాల సంఘాల చైర్మన్ లను క్యాంపులకు తరలించడంతో ఎన్నిక రసవత్తరంగా కొనసాగింది. బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరుగురు సభ్యులు ప్రస్తుతం ఉండడంతో మరో రెండు స్థానాల్లో విజయం సాధించి చైర్మన్ పదవిని దక్కించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేయగా, ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవిని దక్కించుకోవడమే లక్ష్యంగా అడుగులు వేసింది. కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుల గెలుపు బాధ్యతను ఆలేరు నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ప్రభుత్వ పెద్దలు అప్పగించడంతో పాలకవర్గ సభ్యుల విజయమే లక్ష్యంగా పావులు కదిపి ఆరు స్థానాల్లో పోటీలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను గెలిపించుకున్నారు.నార్మాక్ మదర్ డెయిరీ పాలకవర్గ సభ్యుల ఎన్నికల్లో మొత్తం 297 ఓటర్లు ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ ప్యానెల్ అభ్యర్థులు గుడిపాటి మదన్మోహన్ రెడ్డి 229, కల్లేపల్లి శ్రీశైలం 222, పుష్పాల నరసింహులు 181, బత్తుల నరేందర్ రెడ్డి 177 ఓట్లు సాధించగా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి బరిలో నిలిచిన ఆగ్రాల నరసింహారెడ్డి242, మండలి జంగయ్య 237 ఓట్లు సాధించి ఎన్నికల్లో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి వెంకట్ రెడ్డి తెలిపారు. నేడు ఉదయం 11 గంటలకు మదర్ డైరీ కార్యాలయంలో ప్రస్తుతం ఉన్న తొమ్మిది మంది సభ్యులు, తాజాగా గెలుపొందిన ఆరుగురు సభ్యులు మొత్తం కలిపి 15 మంది సభ్యులు నూతన చైర్మన్ ను ఎన్నుకుంటారు.ఈ క్రమంలో పాలకవర్గ సభ్యుల ఎన్నికలు జరుగుతున్న సమయంలో కేతపల్లి మండలం కొప్పోలు గ్రామానికి చెందిన గోపిడి లక్ష్మి అనే మహిళ ప్రస్తుతం ఉన్న నార్మల్ మదర్ డైరీ చైర్మన్ శ్రీకర్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ఆవు చనిపోయిన పట్టించుకునే నాధుడే కరువయ్యారని, సంస్థ లాభాల్లో ఉందా నష్టాల్లో ఉందా అనే విషయాలను చెప్పాల్సిన బాధ్యత చైర్మన్ కు ఉన్న ఆ విషయాలను గోప్యంగా ఉంచడం విచారకరమన్నారు. తమకు పాల బిల్లులు సకాలంలో చెల్లించడం లేదని, రెండు నెలలకు ఒకసారి బిల్లులు చెల్లిస్తుండడంతో తాము ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. గతంలో చైర్మన్ గా ఉన్న గంగుల కృష్ణారెడ్డి నాలుగు రూపాయలు ధర పెంచడం జరిగిందని అన్నారు. మదర్ డైరీ చైర్మన్ గా పనిచేసిన గుత్తా జితేందర్ రెడ్డి అర్ధరాత్రి ఫోన్ చేసి సమస్య చెప్పుకున్న సావధానంగా విని సమస్య పరిష్కారానికి కృషి చేశారన్నారు.కానీ నేడు ఆ పరిస్థితి కనిపించడం లేదని ఆమె వాపోయారు.

## మహిళల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:




మహిళల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి అన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళా సంక్షేమం కోసం పెద్దపీట వేసిందన్నారు. అందులో భాగంగానే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా ప్రయాణించే వెసులు బాటును కల్పించిందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ పార్టీ తన చిత్తశుద్ధిని చాటుకుంటుందన్నారు. మహిళలకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద వంట గ్యాస్ వినియోగిస్తున్న దారిద్ర రేఖకు దిగువన ఉన్న మహిళలకు కేవలం 500 రూపాయలకు వంట గ్యాస్ సిలిండర్ అందించాలనే లక్ష్యాన్ని నెరవేరుస్తూ ఆ దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రజలందరూ వారు సరుకులు తీసుకునే రేషన్ షాపుకు వెళ్లి తమ రేషన్ కార్డును చూపించి మహాలక్ష్మి స్కీముకు సంబంధించిన రసీదును తీసుకొని కేవలం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె మహిళలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టిపిసిసి క్యాంపెనింగ్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్,టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ లకు కళ్లెం సుజాతా రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పిల్లలకు ఆటలు ఆనందాన్ని ఆరోగ్యాన్ని ఇస్తాయి




టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్ట్ ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి డివిజన్ 32 ఎస్ఆర్ఆర్ తోట2 అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఆటలు నిర్వహించారు. పిల్లలకు ఆటల వల్ల శారీరకంగా, మానసికంగా అభివృద్ధితోపాటు పిల్లలకు ఆనందాన్ని ఆరోగ్యాన్ని ఇస్తాయని అన్నారు. న్యూ సర్క్యూలం ప్రకారం ప్రీ స్కూల్ కార్యక్రమాలు టైం టేబుల్ సెలబస్ ప్రకారం అంగన్వాడీ టీచర్లు బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సునీత, ఆయా శిరీష, అంగన్వాడీ పర్యవేక్షణ కమిటీ సభ్యులు, తల్లులు శిరీష, కృష్ణసుధా, మౌనిక, సంధ్యారాణి, పిల్లలు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర పరపతి సంఘం ఆద్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమం

**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:





శ్రీ రాజరాజేశ్వర పరపతి సంఘం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ మహాగణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మహా అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గణపతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బూర రమేష్, ఉపాధ్యక్షుడు సట్ల సుభాష్ అధ్యక్షతన కమిటీ సభ్యులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాలుగా గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. తుమ్మల పద్మ సాంబయ్య దంపతులు స్వామి వారి విగ్రహాన్ని ఇప్పించడం జరిగింది. నేడు మహా అన్నదాన ప్రసాదాన్ని కొంగ మాధురి రజినీష్ దంపతుల ఆర్థిక సహాయంతో నిర్వహించామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పెంచాల కుమారస్వామి, పాల మధుసూదన్, పెద్దగోని కోటి, దీకొండ లక్ష్మణ్, అంబటి రాజు, నాంపల్లి రాజు, మామిడాల నగేష్, రాజు, మట్టేపెల్లి సతీష్, విశ్వరూపాచారి, భక్తులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన ఏసిపి నర్సయ్య

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు దశకు చేరుకోవడంతో శుక్రవారం నిమజ్జనం ఏర్పాట్లపై అధికారులతో కలిసి నిమజ్జనం చేసే ఊర చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను వర్ధన్నపేట ఎసిపి నరసయ్య పరిశీలించారు. నిమజ్జనం జరిగే స్థలంలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని, నిమజ్జన సమయంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కూడా ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం జరిగేలా చూడాలని కోరారు. డిజే సప్పుల్లతో రహదారులపై వాహనదారులకు ఇబ్బంది కలగకుండా గణేష్ ఉత్సవ కమిటీలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వెంకటరమణ, గ్రామ కార్యదర్శి రామారావు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
14-09-2024



# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి

**మత రాజకీయాలను ఎండగట్టండి**

**సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు**

**ఘనంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ప్రారంభం**



టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:

1946 నుంచి 1951 వరకు కుల, మతాలతో సంబంధం లేకుండా తెలంగాణ ప్రాంతంలో వీరోచితంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని, చరిత్ర పట్ల కనీస అవగాహన లేని బిజెపి పార్టీ తన మత రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను వక్రీకరించాలని ప్రయత్నిస్తున్నదని, మహోన్నత పోరాట వారసత్వం కలిగిన తెలంగాణ ప్రజలు బిజెపి మతన్మాద కుట్ర రాజకీయాలను అడ్డుకోవాలని సిపిఐ ఎం.ఎల్ (ప్రజాపంథా)మాస్ లైవ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి, కామారెడ్డి గూడెంలోని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరులు దొడ్డి కొరయ్య, షేక్ బందగిల స్థూపాల వద్ద ఘనంగా నివాళులర్పించి, తెలంగాణ రైతంగ సాయుధ పోరాటా వారోత్సవాలను ప్రారంభిస్తూ, పోరాటంలో అమరులైన వీరులను స్మరిస్తూ, స్మారక సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య స్థూపం వద్ద నుండి షేక్ బందగి స్థూపం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోటు రంగారావు మాట్లాడుతూ.. నాడు తెలంగాణ ప్రజలు నిజాం నిరంకుశ పాలనకు, రజకారుమూకల దౌర్జన్యాలకు, పటేల్, పట్వారి, భూస్వామ్య రాచరిక బానిసత్వంపై తిరగబడి, భూమి, భుక్తి, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం విరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కొనసాగించారని గుర్తు చేశారు. ఈ పోరాటంలో కుల, మతాలకతీతంగా ప్రజలంతా విరోచితంగా పోరాడి, దోపిడీకి వీలు లేని మూడువేల గ్రామా రాజ్యాలను నిర్మించుకున్నారని, భూస్వాముల చెరలో ఉన్న 10 లక్షల ఎకరాల భూమిని ఆక్రమించుకొని సాగు చేసుకున్నారని, వెట్టి చాకిరిని రద్దు చేసుకున్నారని, కౌలు రైతులకు భూమిపై హక్కులు కల్పించుకున్నారని అన్నారు. ఈ పోరాటంలో 5 వేల మందికి పైగా కమ్యూనిస్టు గెరిల్లా పోరాట యోధులు తమ ప్రాణాలు తృణప్రాయంగా అర్పించారని గుర్తు చేశారు. ఇండియన్ ఎనాన్ గా మారబోతున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నాడు నెహ్రూ, పటేల్ సైన్యాలు నైజాం ప్రభుత్వంతో కుమ్మక్కై కుట్రపూరితంగా, కమ్యూనిస్టుల ఏరివేతే ధ్యేయంగా అణిచివేశారని తెలిపారు. 1948 సెప్టెంబర్ 17న నైజాం ప్రభుత్వం లొంగిపోతే, తెలంగాణలో 1951 వరకు యూనియన్ సైన్యాలకు ఎవరిని అణచడానికి ఉండాల్సి వచ్చిందో ప్రజలంతా తెలంగాణ నిజమైన చరిత్రను తెలుసుకోవాలని కోరారు. అందుకే చరిత్రలో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు జరిగింది విమోచన కాదు. వీలినం కాదు. ముమ్మాటికి విద్రోహమేనని తెలిపారు. అందుకే తెలంగాణ ప్రజలంతా సెప్టెంబర్ 17న తెలంగాణ విద్రోహదినంగా పాటించాలని, సెప్టెంబర్ 13 నుండి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను గ్రామ, గ్రామాన విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోకినపెల్లి వెంకటేశ్వర్లు, చంద్రన్న, ఆవుల వెంకటేశ్వర్లు, జి.సదానందం, రాష్ట్ర నాయకులు సీఐ పుల్లయ్య, కొత్తపల్లి రవి, వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి, సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవ అవగాహన సదస్సు పోస్టర్ల ఆవిష్కరణ

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ కె.శశాంక ఐ.ఎ.ఎస్**

టైమ్స్ఆఫ్ వార్త-రంగారెడ్డి:



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక అక్టోబర్ నెలలో జరిగే సమాచారహక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవ అవగాహన సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శశాంక మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రతి పౌరునికి భారత్ వంటి అనేక ప్రజాస్వామ్య దేశాలలో సమాచార హక్కు ప్రాథమిక హక్కులలో భాగంగా అత్యంత విలువైన మానవ హక్కుగా గుర్తించారన్నారు. ప్రజలకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు పథకాల గురించి అవగాహన పెంచుకోవడానికి కూడా సమాచార హక్కు ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని శక్తివంతమైన సాధనంగా ఉపయోగించాలని అప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యం సక్రమంగా అమలవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, విద్యా అధికారులు, పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, మైనింగ్ అధికారులు, మెడికల్ సిబ్బంది, అంగన్వాడి ఉద్యోగులు, వివిధ శాఖల అధికారుల సమక్షంలో విద్యార్థులకు, యువకులకు సమాజంలో సమాచారహక్కు చట్టం వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రజలకు అవసరమైన కార్యక్రమాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయుటకు జాతీయ, రాష్ట్ర కమిటీలు అవగాహన సదస్సును నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, ఆర్టీఐ రంగారెడ్డి జిల్లా సభ్యులు రామగళ్ళ శ్రీనివాస్, దొడ్డి రాజు యాదవ్, కాకి శేఖర్, ఉడుగుల మధు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు నుండి కడివెండికి కామ్రేడ్ల బైక్ ర్యాలీ

టైమ్స్ఆఫ్ వార్త-తొర్రూరు:



మహోత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్తూపం వద్ద నివాళులర్పించటానికి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తొర్రూర్ నుండి కడివేండికి బైక్ ర్యాలీని తొర్రూర్ బస్సు స్టాండ్ వద్ద ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీని ప్రారంభిస్తూ సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ సంగ్ పరివారి, హిందుత్వ శక్తులు తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లిం ఘర్షణలుగా చిత్రీకరిస్తూ చరిత్రను తిరిగి రాసే కుట్రలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ప్రజలకు వాస్తవాలను ప్రచారం చేయాలని అన్నారు. అందులో భాగంగా సెప్టెంబర్ 13 నుంచి 18 వరకు తెలంగాణలోని వాడవాడలా విస్తృత ప్రచారాన్ని సాగించటానికి సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని అన్నారు. అందులో భాగంగా తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్తూపం వద్ద నివాళులర్పించి, కామారెడ్డిగూడెంలోని షేక్ బందగి స్థూపం వరకు బైక్ ర్యాలీని నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోకన్నపల్లి వెంకటేశ్వర్లు, పాయం చంద్రన్న, గద్దం సదానందం తదితరులు పాల్గొననున్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 3000 గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాలను పేదలు పంచుకున్నారని అలాంటి భూములు దొరలకు అప్పజెప్పిన సెప్టెంబర్ 17 విద్రోహ దినమేనని అన్నారు. అసమాన త్యాగాలతో పోరాడి సాధించుకున్న హక్కులను కోల్పోయిన రోజును విముక్తి దినంగా ఎలా జరుపుతారని రవి ప్రశ్నించారు. పాలకవర్గ పార్టీలు ముఖ్యంగా బిజెపి, కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు పేదలను కడుపేదలుగా ధనికులను మరింత ధనికులుగా చేయు కుట్రలను పన్నుతాయని అన్నారు. అందులో భాగంగా నైజాం చక్రవర్తికి రాజ్ ప్రముఖ బిరుదునిచ్చి, రాజాభరణాలు ఇచ్చి సన్మానించారని అన్నారు. దేశంలో పెరుగుతున్న పేదరికం నిరుద్యోగం ఆకలి చావులు వలసలను ఎదుర్కోటానికి విముక్తి మార్గమే పరిష్కారం అందుకు వర్గ పోరాటాలను తీవ్రతరం చేయాల్సిన బాధ్యత నేటి యువత తీసుకోవాలని అన్నారు. సెప్టెంబర్ 17 విద్రోహ దినాన్ని పురస్కరించుకొని ప్రజలను చైతన్యవంతం చేయటానికి విస్తృత ప్రచారాన్ని చేయనున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా నాయకులు ములుకురి జగ్గన్న, తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, జిల్లానాయకులు బిళ్లకంటి సూర్యం, డివిజన్ నాయకులు కే.రాజేశ్వర్ రెడ్డి, ఉమ్మగాని సత్యం, సిగ్గేమ్ యాకయ్య, ఈర్ల వెంకన్న, చింతా నవీన్, రమేష్, దేవేందర్, సంతోష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీని తలపిస్తోన్న రేవంత్ పాలన

(మొదటి పేజీ తరువాయి)..

ఇంటిపై దాడులు చేయించారన్నారు. సమైక్యాంధ్రలో కూడా తాము ఇన్నీ నిర్బంధాలు ఎదుర్కోలేదని చెప్పారు. కౌశిక్‌రెడ్డిని హౌస్ అరెస్టు చేసినట్టే.. గాంధీని అరెస్టు చేసి ఉంటే ఈ గొడవ జరిగేదే కాదన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పదేండ్లపాటు అందరినీ కలుపుకొని పనిచేశారన్నారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా 16వ ఆర్థిక సంఘం ఎదుట తమ వాదనలు వినిపించినట్టు తెలిపారు. పీఏసీ చైర్మెన్ ఎన్నిక ఎలక్షన్ ద్వారా జరగలేదని.. సెలక్షన్ ద్వారా జరిగిందన్నారు. ఢిల్లీలో సీఎం మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. ఎన్నిక ద్వారా పీఏసీ చైర్మెన్‌ను ఎన్నుకున్నామని చెప్పడం సిగ్గుచేటన్నారు. రివ్యూ చేయాల్సింది ఈ ఘటనపై కాదని.. తమ పాలనపై అని చెప్పారు. గతంలో యూట్యూబ్ ఛానల్స్ రేవంత్‌కు గొప్పగా కనిపించాయని, ఇప్పుడు ఎందుకో నచ్చడం లేదన్నారు. దానం, గాంధీ.. కేసీఆర్ నాయకత్వంలో పని చేసినప్పుడు ఎలా ఉన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా తమ పార్టీ ఎమ్మెల్యే లను, నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడాన్ని ఖండించారు. అంతకుముందు హరీశ్‌రావు ఇంటికి వచ్చిన పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు.

# షరతుల్లేని తక్షణ సాయం

(మొదటి పేజీ తరువాయి)..



పరిశీలించాలని సిఎం అధికారుల బృందానికి సూచించారు.

**వరదల నివారణకు శాశ్వత చర్యలు తీసుకునేందుకు శాశ్వత నిధి ఏర్పాటు చేయాలి**

ఖమ్మం జిల్లా మున్నేరు వాగుకు రిటైనింగ్ వాల్ నిర్మించడం వల్ల అక్కడ వరద నివారణకు శాశ్వత పరిష్కారం కల్పించవచ్చని సిఎం వారితో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తనవంతుగా నిధుల వాటాను భరించేందుకు సిద్ధంగా ఉందన్నారు. రాకాసి తండా, సత్యనారాయణ తండాతో పాటు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న తండాల ప్రజలను సమీపంలో సురక్షితంగా ఉండే ప్రాంతంలో ఇళ్లను కేటాయిస్తామని సిఎం చెప్పారు. ఇండ్ల నిర్మాణాలకు అవసరమైన సాయం అందించాలని కేంద్రాన్ని కోరుతున్నామన్నారు. రాష్ట్రంలో భవిష్యత్‌లో వరదల నివారణకు శాశ్వత చర్యలు తీసుకునేందుకు శాశ్వత నిధి ఏర్పాటు చేయాలని కేంద్ర బృందాన్ని సిఎం కోరారు. శాశ్వత పరిష్కారం కోసం కేంద్రం కార్యాచరణ చేపట్టాలని కేంద్ర బృందానికి సిఎం విజ్ఞప్తి చేశారు. కేంద్ర బృందం అంతకు ముందు తెలంగాణలో వర్షాలు, వరదలతో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు రాష్ట్రంలో పర్యటిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసింది. సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు రాష్ట్ర రెవెన్యూ అధికారులతో చర్చించిన కేంద్ర బృందానికి రాష్ట్రంలో జరిగిన ఆస్తినష్టం, పంట నష్టం గురించి మంత్రి పొంగులేటి తెలియజేశారు. ఏయే ప్రాంతాల్లో వర్షాలు, వరదలకు రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందో మంత్రి పొంగులేటి అధికారుల బృందానికి వివరించారు. మానవీయ కోణంలో రాష్ట్రాన్ని ఆదుకోవాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సైతం కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు.

**జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అడ్వయిజర్ కల్నల్ కెపి సింగ్ నేతృత్వంలో**

సెప్టెంబర్ మొదటివారంలో తెలంగాణను భారీ వర్షాలు, వరదలు ముంచెత్తిన సంగతి తెలిసిందే. అనంతరం రాష్ట్రంలో వరద నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేయడానికి స్వయంగా కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇది వరకే ఏరియల్ సర్వే చేయగా గురువారం ఆరుగురు సభ్యులు గల కేంద్ర బృందం రాష్ట్రంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించింది. ఈ నేపథ్యంలోనే జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అడ్వయిజర్ కల్నల్ కెపి సింగ్ నేతృత్వంలోని కేంద్ర బృందం క్షేత్ర స్థాయి పర్యటన పూర్తి చేసుకొని శుక్రవారం సచివాలయంలో మంత్రులు, అధికారులతో భేటీ అయ్యింది. కాగా, రాష్ట్రంలో జరిగిన వరద నష్టం అంచనా వేయడానికి శుక్రవారం సచివాలయంలో కేంద్ర బృందంతో సిఎం రేవంత్ రెడ్డి తో సహ మంత్రుల బృందం సమావేశం అయిన నేపథ్యంలో పలు అంశాలను వారు కేంద్ర బృందంతో చర్చించారు. అయితే కేంద్ర బృందం ఇచ్చే నివేదికల ఆధారంగా విపత్తు సాయాన్ని అందిస్తామని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా గతంలో హామీ ఇవ్వగా రెండు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన తీవ్ర వరద నష్టాలపై తక్షణ సహాయక చర్యల కింద తెలంగాణ, ఎపికి కలిపి రూ.3,300 కోట్ల ఆర్థిక సాయాన్ని కేంద్ర ప్రభుత్వం ఇదివరకే ప్రకటించిన విషయం తెలిసిందే.

# పంట వేస్తేనే రైతు భరోసా

(మొదటి పేజీ తరువాయి)..



దేశవ్యాప్తంగా గద్వాల పత్తి విత్తనాలకు డిమాండ్ ఉన్నందున ముఖ్యమంత్రితో చర్చించి ఆర్గనైజర్లతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకంలో భాగంగా మల్లమ్మకుంట రిజర్వాయర్‌ను త్వరగా నిర్మించేందుకు సిఎంతో చర్చించి పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. అయిజ వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేసే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడి పరిహారం ఉద్యోగం అందేలా చూస్తామని అన్నారు. బీచుపల్లి ఆయిల్ మిల్లు ఉత్పాదకతకు మిషనరీలు, ఇతర ఏర్పాట్లు చేయించి వచ్చే సంవత్సరాంతం వరకు ప్రారంభించి ఇక్కడ నిరుద్యోగాన్ని రూపుమాపుతామని అన్నారు. ఆయిల్ పామ్ తోటలు పెంచడం వల్ల ప్రతి రైతుకు ఎకరాకు రూ.1.50 లక్షల ఆదాయం లభిస్తుందని అన్నారు. రైతులు విరివిగా ఆయిల్ పామ్ తోటలను సాగు చేసి లబ్ధి పొందాలన్నారు. మారుతున్న కాలాన్ని బట్టి రైతులు నూతన సాంకేతిక పద్ధతులను అవలంబించి అధిక లాభాలు పొందాలన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. పాలమూరు జిల్లా వాసుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధిపథంలో నడిపిస్తారని తెలిపారు. అలంపూర్, అయిజ వ్యవసాయ మార్కెట్ యార్డుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, జిల్లా ఎస్పి శ్రీనివాసరావు, అలంపూర్ మాజీ ఎంఎల్ఎ సంపత్ కుమార్, కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ గౌడ్, డైరెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు ఆర్‌డిఓ రామచందర్, మార్కెటింగ్ ప్రాంతీయ ఉపసంచాలకుడు ప్రసాదరావు, జిల్లా మార్కెటింగ్ అధికారిణి పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలపై సిఎం సీరియస్

(మొదటి పేజీ తరువాయి)..

శాంతి భద్రతలకు చిన్నపాటి విఘాతం కలిగినా ప్రభుత్వం సీరి యస్ గా తీసుకుంటుందని డిజిపి హెచ్చరించినట్టు తెలిసింది. శాంతి భద్ర తల విషయంలో రాజీ పడే సమస్యే లేదని డిజిపి సీరియస్‌గా చెప్పినట్టు తె లిసింది. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారి పట్ల కఠినంగా వ్యవ హరించాలని డిజిపి ఆదేశించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారి పట్ల కేసులు నమోదు చేయాల్సిందిగా డిజిపి ఆదేశించారు.

# రాజుపేటలో ఘనంగా మహా అన్నదానం

- వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు కొర్ర రమేష్ నాయక్ దంపతులు
- 600 మందికి కొర్ర రమేష్ నాయక్ ఆధ్వర్యంలో మహా గొప్ప అన్నదానం
- ముఖ్య అతిథులుగా ప్రారంభించిన కూసుమంచి మండల క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి
- మండల మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి

టైమ్ ఆఫ్ వార్త - పాలేరు



కూసుమంచి: మండలంలోని రాజుపేట గ్రామంలోని వినాయక విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అతిథులుగా హాజరై ప్రారంభించారు. ముందుగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,గణేష్ ఉత్సవ కమిటీ బాధ్యులు నాయకులకు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం గణపతి విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కొర్ర రమేష్ నాయక్ రమాదేవి దంపతులు పీటలపై కూర్చోని ప్రత్యేక పూజలు నిర్వహించి పూజల్లో పాల్గొన్నారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిచారు అదేవిధంగా మాట్లాడారు. మండలంలో గాని రాజుపేట గ్రామంలో గాని ప్రజలందరిని వినాయకుడు చల్లగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా పండే విధంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొర్ర రమేష్ నాయక్ తెలియజేస్తూ మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి తెలిపారు ఈ సందర్భంగా.. కూసుమంచి మండల క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మండల మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి అరవింద్ నాయక్ బానోత్ కిషోర్ నాయక్ హరినాథ్ నాయక్ గరేన్నే నాగేశ్వరరావు సతీష్ మండల నాయకులు గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

